అనుభవసిద్ధ హోమియోపతి వైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతి వారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు, స్వల్పధరలు. రు 0-1-8 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమియోపతి వైద్యశాస్త్రాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు.4/- కొలదిప్రతులుమాత్ర మేగలవు.

N. B. కాగితముధర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.

హోమియోపతి మెడికల్ హాల్, కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 3-11-1944 No 174

కోప్రాన్ పెద్దపైజు	రు. 2-2-0
కోప్రాన్ మీడియంపైజు	రు. 1 2-0
లెంపెర్గం	రు. 1-2-0
కోప్రాన్ తెలుపు	రు 1-2-0

మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు :
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
ఆర్మీనియన్ స్ట్రీట్,
మద్రాసు.

కోప్రాన్ టూత్ పేస్టు తుమ్మ రసాయనద్రవ్యాలు మిళితమైనవున్నాయి KOP Highly concen

ప్రతిదోసినూ దొరుకుతుంది.

వాల్చెరన్ దీవిపై మిత్రసేనల దండయాత్ర

మాస్నదిని మిత్రదళాలు దాటినవా?

పారిస్, నవంబరు 2: వాల్చెరన్ దీవిలో కాపెల్ పట్టణానికి పశ్చిమంగా రాయల్ నావికా దళాలు దిగినవనీ, ఈ సేనలు దిగడానికిముందు "వార్ స్పైట్", "ఎరీబస్", "రాబర్ట్స్" అనే మిత్ర యుద్ధనౌకలు దీవిలోని శత్రుస్థానాలపై భీకరమైన కాల్పులు సాగించినవనీ 'సుప్రీమ్' కార్యాలయం నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

వాల్చరన్ దీవిపై మిత్రసేనలు ప్రారంభించిన సర్వతోముఖదండయాత్ర సత్రమంగా సాగుతున్నదని దండయాత్రదళాలలో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. షెల్టీరంలో హిట్లర్‌కు వున్న కడపటి కక్షస్థానం వాల్చరన్ దీవి మాత్రమే. కాపెల్కి ఉత్తరంగా మిత్రసేనలు మాస్నదిని చేరినవని అధికారప్రకటన తెలియజేస్తున్నది. అగ్నేయ హాలెండులో రీపెల్ వద్ద ఘోరయుద్ధం జరుగుతున్నది.

వాల్చెరన్ దీవిపై బ్రిటిషు, కెనడియన్ సేనలు భూమిపైనా, సముద్రంపైనా కూడా ఉపయోగపడే టాంకుల సహాయంతో ఈఉదయం దిగినవని జర్మన్ వార్తాసంస్థ కూడా వ్రాయవలసుస్తున్నది. ఫ్లషింగ్ ప్రాంతంలో తమ రక్షణస్థానాలపై మిత్రశక్తులు విజృంభించి రాత్రంతా కాల్పులు జరిపినవనికూడా ఇదేజర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది. పెట్టె ముఖద్వారంకోసం సాగుతున్న యుద్ధం అతిమదళాలో పడినట్లు భావించవచ్చునని జర్మనువార్తాసంస్థ వ్యాఖ్యానిస్తున్నది.

వాల్చెరన్ దీవి దక్షిణ, పశ్చిమకోస్తాలలో బ్రిటిషు కమాండోదళాలు దిగినవని 21 వ మిత్రసైన్య కార్యాలయం ప్రకటిస్తున్నది.

ఈ దీవికి, యూరప్ ఖండానికి మధ్యవున్న వారధిపై కెనడియన్ సేనలు పురోగమిస్తూ కొన్నివందలగజాల స్థానాన్ని ఏర్పాటుచేసుకున్నవని కూడా ఇదేప్రకట.

వాల్చెరన్ దీవిలో

ఫ్లషింగ్ పట్టణంకోసం, రేవుకోసం భయంకరమైన యుద్ధం సాగుతున్నదనీ, షెల్టీరంగంలో జర్మన్ సేనలు కెనడియన్ దళాలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నవనీ జర్మన్ ప్రకటన.

హాలెండు బ్రిటనుతో వ్యాపారం సాగించే రేవులలో అతిప్రధానమైనది ఫ్లషింగ్. రాయల్ విమానాలు వాల్చరన్ దీవిలోని వారఘుల విధ్వంసానికి పూనుకున్నందువల్ల ఫ్లషింగ్‌రేవు క్రమేపీ జలమయమై పోతున్నది. షెల్టీనది దక్షిణపు ఒడ్డువున్న మిత్రసేనలు చిన్నచిన్న పడవలలోవచ్చి ఫ్లషింగ్ వద్దదిగినవనీ 'సుప్రీమ్' కార్యాలయప్రకటన.

వారధిపై యుద్ధం

దక్షిణ బెల్జియంలో వాల్చెరన్ దీవిని కలిపే వారధిపై ఘోరమైన యుద్ధం సాగుతున్నదని జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయప్రకటన.

మాస్నదిని దాటారు

మిత్రసేనలు హెర్టోజెన్‌బాష్‌కు ఉత్తరంగా మాస్నదిని దాటినట్లు ఫ్రెంచి వార్తలు తెలియజేస్తున్నవని బ్రజ్‌ల్లీ రేడియో ప్రకటిస్తున్నది.

పశ్చిమ హాలెండులో పలాయనమైనవి కాగా, స్వల్పంగా మిగిలివున్న జర్మన్ సైనికులు విలంబనయుద్ధాన్ని సాగిస్తున్నారు. బ్రూజెన్ బాష్, బ్రేడాకుమధ్య మిత్రసేనలు మాస్నదిని చేరినవని ఐసెన్‌హోవర్ కార్యాలయప్రకటన.

మాస్నదిపై వంతెనలువున్న నైర్ట్రూజెన్ బర్గునగ్గర మిత్రసేనలు కొన్ని కిలోమీటరు ముందుకు రాగలిగినవని జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది.

పశ్చిమ హోర్జెన్ ప్రాంతంలో అమెరికను, ఫ్రెంచిసేనలు బర్కార్టువద్దా రాంబ్విల్లర్సునద్దా వరసవరసగా ముట్టడులు సాగించినవనీ, ఫ్రెంచిసేన బర్కార్టులో ప్రవేశించిందనీ కూడా జర్మనీ ప్రకటన తెలుపుతున్నది.

ఫ్లోలెన్ దీనికి, ఉస్టర్ హౌట్‌కూ మధ్య ఉత్తర బ్రబాంట్‌లో మిత్ర కవచదళాలు విధి విరామం లేకుండా దాడులు జరుపుతున్నట్లు అంగీకరిస్తున్నారు.

జర్మనుల పలాయనం

ఫీల్డు మార్షల్ మోడెల్ ఆధ్యక్షతకింద పోరాడుతున్న జర్మనుసేనలు మాస్నదిని దాటి పారిపోతున్నట్లు కనిపిస్తున్నదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. శత్రుసేనలు మందుగుండుగనులను మాటిన కారణంచేత, మిత్రపురోగమనానికి చాలా ఆటంకాలు కల్గుతున్నవి. నైర్ట్రూజెన్ బ్రిడ్జిపై జనరల్ డెప్పిసేనలు అగ్నివర్షం కురిపిస్తున్నవి. ఈవంతెన వద్ద ప్రస్తుతం తీవ్రయుద్ధం సాగుతున్నది.

అమెరికన్, పోలిష్ సేనలు నిన్నమార్కీ నదిని దాటినవి.

అమెరికన్ సేనలు ఇక్కడ స్థావరాన్ని 1100 గజాలవరకు విస్తరింపజేసుకున్నవి. జర్మనులు 88 మిల్లిమీటర్ల ఫిరంగులతో తీవ్రప్రతిఘటన సాగిస్తున్నారు.

నాన్సీకి తూర్పుగా...

నాన్సీకి ఈశాన్యంగా ఇరాకురంగంలో తృతీయసైన్య కాల్బలదళాలు $1\frac{1}{2}$ మైళ్లు పురోగమించినవి. అచాల్ట్, వెట్రిఖోర్టు పట్టణాలలో మిత్రసేన ప్రవేశించింది. వెట్రిఖోర్టు నాన్సీకి 15 మైళ్లు ఈశాన్యంగా వున్నది. మ్యూజ్ నదిమీదుగా ఒక ఆనకట్టను అమెరికన్ ఫైటర్, బాంబర్ విమానాలు ధ్వంసంచేసి, ఆప్రాంతాన్ని జలమయంచేసినవని, చతుర్రోజులక్రితం నాన్సీ ప్రాంతంలో ఒక ఆనకట్టను నాశనం చేయడం జరిగిందని పారిస్‌పైకి జర్మనువిమానాలు వచ్చినందున విమానదాడి హెచ్చరిక జరిగింది. తత్పూర్వం కొంచెం సేపటికే జనరల్ డీగాల్ నగర సమీపంలో ఒక సభలో ఉపన్యసించాడు.

జర్మనులకు మట్టిగుడిసెలు

విమానదాడుల కారణంగా తమ నివాసాలను కోల్పోయిన జర్మనులు మట్టిగుడిసెలలో నివసించాలని జర్మన్ కార్మికశాఖా మంత్రి ప్రకటించాడు

టోకియోపైమిత్రవిమానాలు

జపాను రేడియోవార్తలు

న్యూయార్కు, నవం 1: టోకియోపై పలు శత్రువిమానాలు యీవాళ మధ్యాహ్నం వచ్చాయని టోకియో రేడియో ప్రకటించినవార్తయిక్కడ అందుకోబడెను

జపాను ముఖ్యపట్టణంమీద విమాన విహారం జరిగిన విషయమేమీ తమకు తెలియదని అమెరికా యుద్ధశాఖవారు ప్రకటించిరి.

ప్రాచ్యరంగంలో కొత్త అమెరికా సేనానులు

మేజరు జనరలు
ఏ. సిడెడెమేన్ గారు
చైనాలో అమెరికన్ సేనల కొత్త సర్వసేనానిగను, చైనారంగం చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గను నియమింపబడిరి.

లెఫ్ట్ జనరల్ డేనియల్ ఐ. సుల్వాన్ గారు
ఇండియా-బర్మారంగంలో అమెరికన్ బలాల కొత్త సేనాని.

(యునైటెడ్)

కమ్యూనిస్టులకు చాంగ్‌కు సమాధానావశ్యకత

స్టిల్వెల్‌ను రప్పించడం ప్రథమ చర్య

రూజువెల్టుకు మేజరు జనరలు హర్లేనివేదిక

లండను, నవంబరు 1: జనరల్ స్టిల్వెల్ గారిని హటాత్తుగా రప్పించవలసి వచ్చిన క్లిష్ట పరిస్థితి చైనాలో ఏర్పడ్డ విషయమై మేజరు జనరలు పాట్రిక్ హర్లే గారు ఒక నివేదిక తయారుచేసి రూజువెల్టు అధ్యక్షునికి పంపానని డెయిలీమెయిలు పత్రిక న్యూయార్కు విలేఖరి డాన్ ఇడ్డాన్ గారు ఆ పత్రికలో వ్రాశారు. ఆక్కడి చిక్కును పరిష్కరించేందుకు మార్గం అందులో యీ విధంగా సూచింపబడెను. ఉత్తర చైనాలో ప్రబలంగానుండే కమ్యూనిస్టులకు చైనా జాతీయప్రభుత్వానికి సామరస్యం కలుగజేసేటందు అత్యవసరం చుంకింగులో ఏర్పడ్డ క్లిష్టపరిస్థితి మళ్లీ సవ్యంగా సద్దుబాటు అవటానికి స్టిల్వెల్ తొలగింపు ప్రథమ సోపానమని హర్లే గారు తెలిపారట. అటుతరువాత చియాంగ్ పక్షంవారికిని కమ్యూనిస్టులకును సమాధానం కుదుర్చుట సాధ్యపడవచ్చునని అతడు నివేదించెను.

మార్షల్ చాంగ్‌కైషేక్ గారు కమ్యూనిస్టు సేనలకు స్వతంత్రాధికారం యిస్తూ ఒక ప్రకటనచేసి వారు కూడా చియాంగ్ సేనలతో కలిసి జపానుతో పోరాటానికి దిగునట్లు చేయడం ముఖ్యమంటూ హర్లే గారొక సూచన చేశారు.

బ్రిటిషువారి వైఖరికూడా స్టిల్వెల్‌కు సరిపడలేదు

లండన్, నవంబరు 1: స్టిల్వెల్ సేనాని అమెరికాకు ఏలరప్పించబడెనని అమెరికాలో అనేకుల ప్రశ్నగా నున్నది. చాంగ్‌కైషేకుకు అతనికి ఏర్పడ్డ ద్వేషకారణమే గాక యింకా పలు కారణాలున్నట్లు ఊహింపబడుచున్నది. చైనా అధ్యక్షుని కోరికను తృప్తిపరచటానికి అమెరికా ప్రభుత్వం ఆతనిని రప్పించుటకు అంగీకరించినది వాస్తవమే.

స్టిల్వెల్‌కు బ్రిటిషువారి విధానం సరిపడలేదనికూడా ఊహింపబడుచున్నది. బ్రిటిషువారు శత్రుపక్షాలు తుదంగా జరిపేకారనిన్నీ చైనాకు సహాయం చేయాలనేదానికన్నా మలయా, సింగపూరు, హాంగ్‌కాంగులను పట్టుకోవాలనే ఆసక్తి వారికి ఎక్కువగా నున్నదని పుకారు. స్టిల్వెల్ గారు బ్రిటిషువైఖరిని విమర్శించిరి. అగ్నేయ ఆసియా సేనానాయకత్వపు నియామకంగట్లకూడా వారు అయిష్టము తెలిపియుండిరి. (పి. ప్ర. వి.)

పత్రికల ధర తగ్గింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 31: సెంట్రల్ కన్‌స్యూమర్స్ కౌన్సిలు (వస్తువుల సరుపయోగించువారి సంఘము) సభ్యులు పుస్తకాలు పత్రికల ధరల విషయమై ప్రస్తావించినదనియు, వానిధరను తగ్గింపవలసిన కోరికను యీ విశ్వసింపబడుచున్నది ఈ సూచనను పుస్తకాల ప్రతిష్ఠుడైనది. వారిలో యిద్దరు పత్రికా యజమానులు. ఈ సూచన మిత్రపు ప్రభుత్వమువారి విచారణలో నున్నది.

కొత్తజ్యాంకులు వద్దు

బొంబాయి, నవంబరు 2: ఈ దేశములో యికముందు క్రొత్త జాయింటు స్టాక్ బ్యాంకులు స్థాపించుటకు అనుమతింపరాదని రిజర్వ్‌బ్యాంకు సెంట్రలు బోర్డువారు ఇండియా ప్రభుత్వానికి శిఫార్సుచేసిరి. యుద్ధానంతరం మామూలు పరిస్థితు లేర్పడినపుడు పెట్టుబడిదారులకు పేలుండకపోవచ్చునని కారణం తెలిపిరి. (స్వ వి)

జాతీయయుద్ధరంగం దుర్వినియోగం

పంజాబుప్రధానిపై ఆరోపణలు: అసెంబ్లీలో విరామ తీర్మానం

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 1: అసెంబ్లీ తొలిరోజు కార్యక్రమం మొత్తంమీద నీరసంగాకూడా, నిరుత్సాహంగా, నడిచింది. ఈ సమావేశం మూడువారాలు సాగుతుంది ప్రశ్నలకాలం అధికారకార్యక్రమం వినబుద్ధి పుట్టలేదు ఆర్థికగణాంకాలు సర్ జెరెమియా స్మిత్ గారు వారి స్థానాన్ని వారు స్వీకరించవచ్చునని అధ్యక్షులన్నప్పుడు ఒకవింత జరిగింది. ఆసన సెలవుమీద దేశం వెళ్లినప్పుడు ఆ స్థానం తనకింద్రే వుండిపోయిందనుకున్నారు గాని ఆయన రాజీనామా ఇచ్చినట్లు ఎవరికీ సిల్ జోన్స్ గారు ఆయన పనులు చూస్తున్నారనేమాట ఆయన మరచిపోయారు.

డిసెంబరు 27 వ తేదీన అయిపోయే రోల్ కమీషనరు పుర్యోగాన్ని పొడిగిస్తూగా అన్న మాటకు అటూ ఇటూ సహభావం రాలేదు అధికారుల అవిశ్వాసం ప్రవేశపెట్టారు. గవర్నమెంటు సెక్యూరిటీ సందర్భంలో రెయిస్మన్ బిల్లు సెలెక్టుకమిటీకి పంపించారు. ఈ సందర్భంలో డిఫెన్సు బుడ్జెటులు వసూళ్లలో జరిగే అవ్యవస్థలను గూర్చి ఆచార్య రంగా గారూ, సర్దార్ రంగయ్యనాయుడు గారలు ఏకరువు పెట్టారు. జీతరోలు పెరుగు ఇన్వాసే అంచేర్కార్ గారి సవరణలు భేదాభిప్రాయాలు వచ్చింది. మిల్లరోగారి ఉపన్యాసభోరణి చూస్తే ఏరోపియులు దీనికి వ్యతిరేకులనిస్వాంచింది.

ఇది చర్చింపబడుతూండగా లియాఖత్ అలీఖాన్ గారి విరామతీర్మానానికి వేళ అయింది. అంతకు పూర్వం నోటీసు ఇవ్వబడ్డ 31 విరామ తీర్మానాలలో 21 తీర్మానాలు సవ్యంగా లేవని అధ్యక్షులు ఆక్షేపణపై గాని, రాజప్రతినిధి ఒప్పుకోలేదని గాని తోసి పారేశారు. ఇక జాతీయ యుద్ధరంగాన్ని పంజాబు ప్రధాని దుర్వినియోగం చేస్తున్నాడని లియాకత్ అలీఖాన్ గారు తెచ్చిన విరామ తీర్మానం చర్చకు వచ్చినపుడు ప్రతిపాదకులు మంచి పసందుగా వాదించారు. తమ వాదనకు అనుకూలంగా ప్రధాని ఉపన్యాసాలనుంచి వుర్దూపత్రికల ప్రచురణలనల్లేఖించి చూపించారు. జోషి, శాంతసింగ్, నౌమన్, సర్ యామిన్ ఖాన్, జఫ్రుల్లా ఖాన్ గారలు ఆయన్ను బలపరుస్తూ మాట్లాడారు. లీగు తరఫున ఆసెంబ్లీకి తేవటం సబబుకాదని పంజాబుసభ్యుడు గియాజుద్దీన్ గారు లియాకత్ ఖాన్ గార్ని ఎత్తిపొడిచారు. పంజాబునుంచివచ్చిన ఇద్దరు నామినేటెడ్ మెంబర్లు ప్రధానితరఫు పూసుకువచ్చారు జాతీయయుద్ధరంగాన్ని పార్టీ ప్రచారానికి వుపయోగించు కోరాదనే మాట అనుసరణీయమే నటూ ప్రధాని విరోధి అవటంవల్లనే లీగునా రీవిధంగా అసెంబ్లీ కెక్కారని కైలాస జేహోరీలాల్ గారన్నారు. షౌకత్ హయాత్ ఖాన్ గారి బర్తరఫు సందర్భంలో లియాకత్ అలీఖాన్ గారిచ్చిన

2 వ పేజీ చూడుడు

దౌర్జన్యపద్ధతులను కాంగ్రెసు కార్యసంఘ సభ్యులు ప్రోత్సహించలేదు

నిందారోపణలకు ప్రత్యుత్తర మొసగ మేము సిద్ధంగవున్నాము

రాజప్రతినిధికి పౌలానా అజదు లేఖ

[కారాగారమునుండి కాంగ్రెసుకార్యసంఘసభ్యుల పక్షమున కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్‌కలాం అజదుగారు రాజప్రతినిధికి వ్రాసిన లేఖ పూర్తిపాఠాన్ని వా॥ సయ్యదు మహమ్మదుగారు నిన్నటిదినం ఐయటపెట్టిరి. ఈ లేఖలోని మొదటిభాగాలు నిన్నటి పత్రికలో ప్రకటింపబడినవి. లేఖ కడపటిభాగం ఈ క్రింద ప్రకటింపబడినది.]

దేశంలో జరిగిన దౌర్జన్యములను అల్లరులను నిజంగా కాంగ్రెసు నాకే ప్రేరేపించి యుండిన యెడల యావద్భారతదేశ వ్యాప్త ప్రాబల్యమున్నగల కాంగ్రెసు అట్టి దౌర్జన్యములను ప్రోత్సహించిన యెడల అనేక వందలరెట్లు ఎక్కువ తీవ్రమైన పరిస్థితులు దేశంలో సంభవించేవి. అది కనివిని ఎరుంగని మహా సంక్షోభంగా పరిణమించేది.

1940 సం॥ వేసంగిలో ఫ్రాన్సుదేశం ఓడిపోయి జర్మనీకి వశమైనప్పుడు, ఇంగ్లాండు ప్రమాదస్థితిలో ఉన్నప్పుడు, అదివరకు సత్యాగ్రహం చేయవలెననే ఆలోచనలతో ఉన్న కాంగ్రెసు ఆధోరణి మానుకొన్నది. నాజీలు దురాక్రమణ చర్యలకు కాంగ్రెసుమహాసభ ఎంతమాత్రమున్నూ ప్రోత్సహించడం లేదు. గనుక, ఆ పరిస్థితులందు సత్యాగ్రహ సంకల్పమును కాంగ్రెసు విరమించుకొన్నది. అటువంటి క్లిష్టపరిస్థితులందు సత్యాగ్రహ సంకల్పమును కాంగ్రెసు విరమించుకొన్నది. అటువంటి క్లిష్టసమయపరిస్థితులలో బ్రిటిషు గవర్నమెంటును అనేక చిక్కుల పాలు చేసేటటువంటి దారుణపరిస్థితులను యీ దేశంలో కాంగ్రెసు మహాసభ సులభంగా కల్పించగలిగేది.

విద్వేషాన్ని నూరు మార్గాలకు తిప్పుట

మా అరెస్టులు జరుగుటకు పెక్కు నాళల క్రితము వర్కింగుకమిటీ సమావేశాలలోని తీర్మానములద్వారాను తదితర విధములుగాను ప్రజాద్వేషము బ్రిటిషు ప్రభుత్వముయెడల యెట్లా ప్రబలముచున్నదో విశదపరస్తూనే ఉన్నాము. ఇంతవిద్వేషం ప్రజలలో ఇదివరకెన్నడూ వృద్ధికాలేదని మేనుమాత్రమే గాక దేశంలోని మితవాదనాయకులు కూడా చాలామంది ఘోషించి చెప్పారు. దౌర్జన్యతగల కాంగ్రెసునాయకులు యీ ప్రజా విద్వేషావేశము చెందేగనీయక, ప్రజలకు యితర వ్యాపంగములను కల్పించి వారి మనస్సులను అన్యథా ఆకర్షించారు. శాంతియుతమైన కార్య వ్యాపకములను కల్పించారు. ఈ పనిని యింకా జయప్రదంగా కాంగ్రెసువారు సాగించియుండేవారు. కాని యింతలో కథ అడ్డంతిరిగింది. కాంగ్రెసు నాయకులను అరెస్టుచేశారు. వీరి నిర్బంధ ప్రవాసవిషయం రహస్యంగ ఉంచారు. వారినిగూర్చిన మరణవార్తలు అస్వస్థత వదంతులు కూడా దేశంలో వ్యాపించాయి. ప్రజలలో ఉద్రేకం ఆక్రోశం కలిగింది. ఈ విపరీత పరిస్థితులలో అప్పటి ఆగస్టుమాసం అల్లరులు జరిగినవి.

అనంతరకథావిశేషములు

నాయకులందరూ అధిక సంఖ్యాకులుగా అరెస్టు చేయబడినందువల్ల ప్రజలకు హృదయవేదన కలిగింది. అటువంటి సందర్భంలో అట్టి అరెస్టులయిన పిమ్మట సంభవించిన విశేషముల నన్నింటిని నేనిప్పుడు వివరించి చెప్పదలంచుకోలేదు ఒక రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ ఇట్టి దౌర్జన్య కార్యములను ప్రోత్సహిస్తూ ఉత్తరువులు జారీచేసిందని గవర్నమెంటువారు తమ ప్రచురణలో ఒకచోట వ్రాసియున్నారు కాంగ్రెసు మహాసభయొక్క మూలసిద్ధాంతములకు వ్యతిరేకమైన అటువంటి ఉత్తరువులను కాంగ్రెసు మహాసభ జారీ చేయుట అసంభవం —

ఆగస్టు 29 తేదీని మద్రాసు గవర్నమెంటువారు పత్రికలలో చేసిన ఒక ప్రకటనయందు పైపెచ్చిన రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ కరపత్రమును గూర్చిన ప్రస్తావన యున్నది. రైలుపట్టాలను తొలగించవలసినదనీ, ఆ కాంగ్రెసు తాఖీదులో హెచ్చరింపబడిట్లుగా మద్రాసు గవర్నమెంటువారు పేర్కొన్నారు కాని, పార్లమెంటు సభలో ఈ విషయమై ఇండియా కార్యదర్శియగు అమెరీగారు ప్రస్తావించుచు సదరు కాంగ్రెసుకమిటీ తాఖీదు కాగితంలో రైలుపట్టాలు తొలగించమనదనియు ప్రాణహానికరమగు పనులు చేయరాదనియు స్పష్టంగా వ్రాయబడియుండెనని, పార్లమెంటు సభలో పేర్కొనియున్నారు. ఈవిషయంలో సాక్ష్యం యింత అసందర్భంగా ఉన్నదో, ప్రజలకు ఎటువంటి భావాలు కలుగజేయడానికి ఎటువంటి సాక్ష్యాధారాలు బనాయింపబడినవో యీ సందర్భంలో స్పష్టంగా బోధపడుతోంది.

కాంగ్రెసునాయకులు అరెస్టు చేయబడిన సందర్భంలో కాంగ్రెసు అనుచరులు రహస్యతా మే కర్తవ్యం నిర్ణయించుకొని వ్యవహరించవలసియుంటుందని అ. భా. కాం. కమిటీ తీర్మానంలోని చివరి భాగంలో చెప్పబడియున్నదని మీరు నాకు ఫిబ్రవరి 8 తేదీని వ్రాసిన ఉత్తరంలో పేర్కొనియున్నారు. ఆవాక్యంలో అంతర్భావం కొంతే ఉన్నదని మీరు నిర్ణయించి కొన్ని సారాంశములు దానిలో నుంచి సాధించారు. ఇంతకుపూర్వం జరిగియుండిన సత్యాగ్రహోద్యమములలోకూడా ఇటువంటి తీర్మాన నిర్ణయములు చేయబడియుండెను. 1940-41 సం॥ లో జరిగిన వ్యక్తిగత సత్యాగ్రహ సందర్భంలో కూడా ఇటువంటి సందేశములను నేను పలుమారు పేర్కొనియున్నాను. సత్యాగ్రహంలో చేసే పనిచేసేటటువంటివారు తమకు తాము స్వయంగా కర్తవ్యమును నిర్ణయించుకోగల స్వయంసమర్థులై యుండడం అవసరం. ఎందుచేతనంటే నాయకులైన వారు ప్రారంభంలోనే క్షణంలోనైనా అరెస్టు కావచ్చు. అటువంటి అవస్థయీ సారి సత్యాగ్రహ ఉద్యమానికి సంభవించలేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చినట్లయితే, యీ మహాసంగ్రామంలో భారతీయులు తమ శక్తి సామర్థ్యములు నన్నింటినీ ఈ సమరమందు మిత్రరాజ్యాల పక్షమున పోరాడి విజయమును సాధిస్తారని అ. భా. కాం. కమిటీ తీర్మానములో నిర్వచింపబడెను. చాలా దీర్ఘంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగియుండినప్పటికిన్నీ పైపెచ్చిన తీర్మాన భాగమును గూర్చిగాని, ఆ వాక్యముల ప్రాశస్త్యమును గూర్చిగాని కించిత్తుకూడా ప్రస్తావించలేదు. అధికారులు అధికార రీత్యా చేసిన ప్రసంగములలో కూడా యీ విషయమై మాట్లాడలేదు. ఈ విషయమై నేనుకూడా ప్రెసిడెంటు హోదాలో నొక్కిపక్కాణించాను. ఇతర ఉపన్యాసకులు కూడా యీ విషయం విస్తరించి చెప్పారు. ఆఫ్రికాలోను, ఆసియాలోను, యూరోపులోను, ఫాసిస్టులు, జపానువారు, నాజీలు దురాక్రమణలు సాగించియుండిన ప్రారంభదశనుండియు అట్టి చర్యలను కాంగ్రెసు ఖండిస్తూనే ఉంది. ఈ ఫాసిస్టులతో స్నేహభావమును ప్రకటిస్తూ బ్రిటిషు ప్రధానియను చాంబర్లేనుగారు వ్యవహరిస్తూఉండిన దినాలలో కూడా, కాంగ్రెసు మహాసభ మాత్రం ఫాసిస్టు ప్రతికూలంగానే ఉంది.

గతఆగస్టుమాసంలో అ. భా. కాం. కమిటీ చేసిన తీర్మానం పై పెచ్చిన ఆక్షేపణ తత్వాన్ని ద్వేషిస్తూ, శత్రు దండయాత్రల నుండి భారతదేశాన్ని రక్షించుటకు చేయవలసిన కట్టుబాట్టులు అవ్యాంతావశ్యకతను గూర్చి ముఖ్యంగా ప్రస్తావించియున్నది. భారతదేశ రక్షణాయత్నాన్ని, మిత్రరాజ్యాల బలమును ఆ రీతిగా పెంపొందించుటయున్ను ప్రస్తుతం జరుగుచున్న జరుగవలసిన పనులని నేను కూడా నొక్కి చెప్పియున్నాను. ప్రస్తుతం అధికారంలో ఉన్న బ్రిటిషుప్రభుత్వనాయకులు ఒక్కప్పుడు, ఇదివరలో ఫాసిజమును హర్షించారు. జాపానువారి దురాక్రమణలను ఆమోదించారు. ఆ సంగతి కూడా మీరు గమనింపగోరెదను.

మేము సంసిద్ధులము.

మీరు కాంగ్రెసు యెడల చేసిన నిందారోపణలకు ఎప్పటికైనా సమాధానం చెప్పుకోవలసి యుంటుందని మీరు గాంధీగారు హాతుత్తరాలకు వ్రాసిన లేఖలో చివర వ్రాసియున్నారు. అందుకు మేము సంసిద్ధులమై యున్నాము. ప్రపంచం ఎదుట నిలువబడి మా సమాధానములను చెప్పుకొని తప్పు ఒప్పులను నిర్ణయించవలసిన బాధ్యతను లోకమునకే విడిచిపెట్టగలము. అప్పుడు బ్రిటిషు గవర్నమెంటువారు కూడా యీ న్యాయవిచారణకు నిలువబడి తమ సమాధానము కూడా చెప్పుకోవలసి ఉంటుంది. అప్పుడు తప్పు ఎవరిదో లోకమే నిర్ణయిస్తుంది

ఈ ఉత్తరం యింత దీర్ఘంగా వ్రాసినందుకు క్షమించవలెను. కాంగ్రెసు మహాసభ యెడల పలుమార్లు అదేపనిగా అనేక అసత్యారోపణలు చేస్తూ ఉన్నందువల్ల వాటి నన్నింటినీ ఖండించవలసిన బాధ్యత నాకున్నూ నా సహచరులకు వర్కింగు కమిటీ సభ్యులకున్నూ కలదు గ్రహించి యీ లేఖను యింత దీర్ఘంగా వ్రాయవలసి వచ్చింది.

ఈ ఉత్తరం ఫిబ్రవరి 18 వ తేదీ శనివారం సాయంత్రం వ్రాయబడింది. ఇతర ఉత్తరము లన్నిటింతలేనే రిజిస్టర్డు కవరులో బొంబాయి ప్రభుత్వంద్వారా మీకు అందజేయవలసి వచ్చుచున్నది ఆదివారం నాడు రిజిస్టరు ఉత్తరాలు తీసుకోరు గనక దీనిని సోమవారంనాటి పోస్టులో పంపిస్తున్నాము. కాని యిది మీకు చేరటానికి కొన్ని రోజులు పట్టును. ఈ కాలహరణమునకు నేను చింతిస్తున్నాను.

ఇట్లు,
మీ విశ్వాసపాత్రుడు
అబుల్ కలాం ఆజాద్,
కాంగ్రెసు అధ్యక్షుడు.

మనిస్టరు ప్రభువు

మదరాసు, నవంబరు 2: ఇండియా అంతకు సెక్రటరీ మనిస్టరుప్రభువుగారు మదరాసుకు వచ్చి నేడు ఎగ్మూరులో రెడుషీల్డు కౌంటీ, బై. ఎం. సి. ఎ. సెంటరు మున్నగునవి చూచిరి.

జమ్మూదాను మెహతా

బ్రిటిషు ఇండియా ప్రభుత్వప్రతినిధి

ఢిల్లీ, నవంబరు 1: బ్రిటిషుప్రభుత్వానికి ఇండియాప్రభుత్వం తరఫున ప్రతినిధిగా జమ్మూదాను మెహతాగారు నియమింపబడిరని ప్రకటింపబడినది. వీరు అక్టోబరు 30 తేదీన అపదవి స్వీకరించారు.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా వేసుకొని రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లనుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక ప్రెగ్నాల్ సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.
ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

కావలెను

బిల్లుకలెక్టర్ల ఉద్యోగములకు మామూలు హెచ్చువరల అలవన్సులతో గ. 23-2/2-45 మీద పూర్తిచేసిన ఎస్.ఎస్.ఎల్.సి. హోల్డర్లు, లేదా మిలిటరీ వెళ్ళగల 25-40 మధ్య వయస్సుగలవారినుండి 20-11-44 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు నగదుగానైనా, పి. ఓ. పి. సి లుగానైనా, సేమనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లుగానైనా రు 500/- లు సెక్యూరిటీ చెల్లించవలెను. మిగతా వివరములకు, స్టాంపు అంటించిన కవరుతో దిగువ అడ్రెసుకు వ్రాసి తెలిసికొనవచ్చును. అభ్యర్థులు యింటర్‌వ్యూ నిమిత్తమై తమ స్వంత ఖర్చుమీద వచ్చుటకు సిద్ధపడియుండవలెను.
ఎగ్జిక్యూటివు యింజినీర్, యెలెక్ట్రికల్, బెజవాడ.

ప్రకటన

అనంతపురంజిల్లా కద్రి తాలూకా వోబళదేవరచెర్వు మజరా వేమారెడ్డిపల్లె లోవుండే గోళ్లపల్లె మొరెప్పకొమార్లు (1) సుబ్బిరెడ్డి, (2) రామప్ప సర్వులకు తెలియజేయడము ఏమనగా, మా తమ్ముడుచిన్నప్ప గతించి 9 మాసములు గడచినది. కాయలానివారణనిమిత్తమై వూరువిడిచి పోయేటప్పుడు సర్వహక్కులు మాకు ఇచ్చినాడు. అతని భార్య ఆదెమ్మ కొందరి బోధనలకు లోబడి వెండి, బంగారుసొత్తులు మాకు తెలియకుండ అన్యాక్రాంతము చేసినది. ఇసుపెట్టిన్ని, ఓబళదేవరచెర్వు తిప్పేపల్లిగ్రామములకు చేరిన జాయింటు జమీనులున్ను, కుటుంబ ఆస్తిలోని ద్రవ్యముతో బాగెపల్లి తాలూకు నల్లప్పరెడ్డిపల్లెవద్ద పోతి ఇసుంపేరా కొనిన జమీనులు ఎవరు ఆమెవద్ద కొనకూడదు. అట్లు కొనినవారు ఈందు సర్వనష్టములకు బాధ్యస్తులుగా వుంటున్నారు. కొనిన అని చెల్లనేరవు.

(Sd) 1. జి. సుబ్బిరెడ్డి,
2. జి. రామప్ప,

హెచ్చరిక

బ్రహ్మశ్రీ శతావధానులు తిరుపతి వేంకటేశ్వర కవులచే రచింపబడిన పాండవోద్యోగము శ్రీ కృష్ణరాయబారము పాండవ విజయము మొదలగు నాటకములు గాని వానియందలి భాగములుగాని, నాటకం పెనీలుగాని, నటీనటులుగాని, తదితరులుగాని ఎట్టి పరిస్థితులయందును కాపీరైటు చారుల తరఫున ఈ దిగువ సంతకము చేసిన వారియొక్క లిఖితపూర్వకమైన అనుమతి ముందు గా పొందనిదే ప్రదర్శింపరాదనియు, అట్టి అనుమతిమీద ప్రదర్శనమునకు కారకులైన, పాల్గొనిన ఆసామీగాని, ఆసామీలుగాని, ప్రదర్శనమునకు చోటిచ్చిన హోటళ్లగాని నష్టపరిహారమునకును మేము జరుపబోవు సివిలు క్రిమినలు చర్యలకును బాధ్యులగుదురని యిందుమూలముగా తెలియజేయడమైనది.

దివాకర్ల వేంకటావధాని,
గరల్సుస్కూళ్ల ఇన్స్పెక్టర్సు ఆఫీసు, గుంటూరు

షరా:—పై పైవిలాసములకు వ్రాసిన మకుటం బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటకవుల గ్రంథములు సరసమైన ధరలకు బదులుగలదు.

నోటీసు

బందుమూలమున తెలియపరచునదేమనగా, రాందేవ్ ఏ. పోడార్, రాంనాథ్ ఏ. పోడార్, మెసర్సు పోడార్ సన్స్ లిమిటెడ్, మెసర్సు పోడార్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్, భగవతీబాయి బి. ఖైతాన్ మరియు భగవతీప్రసాద్ ఖైతాన్ గార్లు యెక్స్‌లెన్సియర్ ఫినిషింగ్ ప్రాడక్ట్స్ కంపెనీ లిమిటెడ్ తాలూకువారి షేర్లన్నియును, వి. కే. మీనన్ గారిపేర ట్రాన్సుఫరు చేసియున్నారు. సదరు రాందేవ్, ఏ. పోడార్ మరియు తదితరులు సదరు కంపెనీలోగాని, దానివిషయములలోగాని ఇంతటినుండి యెట్టిసంబంధమును కలిగియుండలేదు.
వి. కే. మీనన్ గారు యిపుడు సదరు కంపెనీకి మేనేజింగ డైరెక్టరు అయియున్నారు.
సదరు యెక్సెల్లియర్ ఫినిషింగ్ ప్రాడక్ట్స్ కంపెనీ లిమిటెడ్ కాతాదారులందరు కంపెనీకి యిదివరకు మాదిరిగానే తమతోడ్పాటు యొసగగలందులకు కోరబడుచున్నారు

ఎక్సెల్లియర్ ఫినిషింగ్ ప్రాడక్ట్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున
వి. కే. మీనన్,
మేనేజింగ డైరెక్టర్.

ఉబ్బసము, క్షయ

బరకలలో క్రిములను సంహరించు స్వరూపి నుండు. "అస్థమాడైరా" (ఉబ్బసము) ఇది వర్తమాన కాలమందు పోయిన భోజన్ గారుగారు ప్రతింపబడి తే కనిపెట్టబడినది. జుడ్డి రు. 2-8-0. జాబులుఆర్డర్లమున వ్రాయుడు.
W. DYE & CO,
P. O. Wari, Dacca A. P. (Bengal)
స్థితిస్థానం:—రాజా సెక్రెటరీ హాలీ, 31, ఫరంగాలా స్ట్రీటు, బెయిలుగారు కలకత్తాలో.

గంటల పంచాంగం

తారణ సం॥ కార్తిక బ॥ తృతీయ 1944 నం॥ నవంబరు 3 శుక్రవారం
సూ॥ రృ ప 3-11 కో ప 3 6 వర్జ్యం ఉ 7-20 మొ 8-53 వ.
బ॥ చవితి నవంబరు 4 శనివారం
తె॥ ప 2 15 మృ ప 2-49 వర్జ్యం రా 11-18 మొ 12-55 వ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ కార్తిక బ॥ తృతీయ
శుక్రవారము

ప. గోదావరికి కళాశాల

చెన్నాగాస్ట్రంలో తమిళులకంటె ఆంధ్రులు ఉన్నత విద్యలో వెనుకబడి వుండటం సుప్రసిద్ధం. మిమనరీలు స్థాపించనీ, ఇతర విధంగా ఏర్పడనీ మొత్తంమీద చాలా కాలం కిందటనే తమిళనాడులో అనేక కళాశాలలు నెలకొల్పబడి వుండటమూ, ఆంధ్రులకట్టి సౌకర్యం లేకపోవటమూ ఈ పరిస్థితికి ముఖ్యహేతువులలో వొకటి. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపితమైనా, ప్రభుత్వమువారి రీసంస్థపై ఇంకా సవతితల్లి ప్రేమనే కురిపిస్తున్నారు. ఉన్నత విద్యల విషయమై ఆంధ్రులిప్పుడిప్పుడే తమ అక్కరలను గుర్తిస్తూ వుండటం శుభసూచకం. గుంటూరు పురపాలకసంఘంవారు ఇటీవల స్త్రీల కళాశాలను స్థాపించి ఆంధ్రదేశానికి మార్గదర్శకులైనారు. పశ్చిమగోదావరిజిల్లా ప్రముఖులు తమ జిల్లా కొక కళాశాలను నెలకొల్పేటందుకు చాలాకాలంగా కృషిచేస్తున్నారు. ఆంధ్రదేశంలో కనీసం జిల్లా కొక్క కళాశాల అయినా వుండటం అత్యవసరం. అందుచేత పశ్చిమగోదావరిజిల్లా ప్రముఖులు తలపెట్టిన వుద్యమం శ్లాఘింపదగిందే. కాని, ఈ కళాశాలను జిల్లాలో ఏ పట్టణంలో స్థాపించవలె నన్న విషయమై భీమవరం వాస్తవ్యులకున్నూ, ఏలూరు పౌరులకున్నూ అభిప్రాయభేదాలు జనించి, ఎవరికి వారు తమ తమ పట్టణాల్లో కళాశాలను ఏర్పాటు చేయటానికి తీర్మానించినట్లు తెలుస్తున్నది.

గతమాసం 14-వ తేది భీమవరంలో జరిగిన జిల్లా వాస్తవ్యుల సమావేశంలో యూనివర్సిటీ కళాశాలను భీమవరంలో స్థాపించవలెననీ, భీమవరం తాలూకా ప్రజలు ఆరు లక్షల రూపాయలనూ, 50 యకరాల స్థలమునూ విరాళంగా ఇవ్వటానికి పూనుకొన్నందున, తక్కిన తాలూకాల వారు మిగతా సహాయం చేయవలెనని కోరుతూ ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించబడింది. అయితే ఈ తీర్మానం జరిగిన పిమ్మట ప.గో. జిల్లా కాలేజీ కమిటీ కార్యనిర్వాహకవర్గంవారు ఏలూరులో సమావేశమై, భీమవరం కాలేజీ కమిటివారు ఎట్టి విధమగు రాజీకినీ అంగీకరింపనందున జిల్లా హెడ్‌క్వార్టర్సు పట్టణమైన ఏలూరులో కళాశాలను స్థాపించవలెననీ, అందుకు వలసిన సొమ్ము సమకూలు చేయవలసిందనీ తీర్మానించారు. ఏలూరు పురపాలక సంఘంవారు కూడా ఏలూరులోనే కళాశాల వుండవలెనని ఇటీవల తీర్మానంచేశారు. భీమవరంవారు తమ లోగడ తీర్మానాన్ని పురస్కరించుకొని కళాశాల స్థాపనవిషయంలో నిబంధనలు వగైరా తయారు చేయటానికి కొక కమిటీని నియమించి, తదితరప్రయత్నాలు చేస్తూవున్నారు.

జిల్లాకంతటికి ప్రస్తుతం ఒకే కళాశాలను స్థాపించవలెనని ముందు సంకల్పించుకోవటమున్నూ, ఏలూరు, భీమవరాల మధ్య సమాధానం కుదరక పోవటంచేతనే ఎవరికి వారు ప్రత్యేకప్రయత్నాలు చేసుకుంటున్నట్టున్నూ, పై విషయాలవల్ల విదితమౌతూవుంది. ఆయా జిల్లాల వైశాల్యాన్నిబట్టీ, జనాభానుబట్టీ, తక్కిన అక్కరలనుబట్టీ, ఒకటి గాదు, అవసరమైనంతవరకు ఎన్నికళాశాలలనైనా స్థాపించుకొనడంలో తప్పేమీ లేదు. కాని, పశ్చిమగోదావరిజిల్లాలో రెండు కళాశాలల కొరకు నేడు జరిగే ప్రయత్నం కేవలం ఈ దృష్టితో జరుగుతున్నదని చెప్పలేకుండా వున్నాము. జిల్లాలో నిజంగా రెండు కళాశాలలకు అవసరమే వుండి, రెంటినీ స్థాపించటమే కాకుండా, నిపుణంగా నిర్వహించటానికి తగిన సాధనసంపత్తి అమరే యెడల వుభయ ప్రయత్నాలు కూడా ఆదరణీయాలనటానికి సందేహం లేదు. పూరక కళాశాలల సంఖ్య పెరిగి ప్రయోజనం లేదు. ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని అవి సాధించగలిగి వుండాలి. నిపుణవంతంగా నిర్వహించబడాలి. ఈ రెండు మరతులు చాలా ముఖ్యంగా మే మెంచుతున్నాము. ఈ కళాశాలలు ఏ విధమైనవో, వీటి విశిష్టత ఎట్టిదో ఇంకా నిర్ణయించబడనట్టు తెలుస్తున్నది. ఇట్టి స్థితిలో ప్రస్తుతం రెండు కళాశాలలు ఎంతవరకు అవసరమనే విషయమై ఉభయవర్గాలకు చెందిన ప్రముఖులూ తీవ్రంగా పర్యాలోచించవలసిందనీ, ప్రస్తుతం ఒకే కళాశాలను నెలకొల్పుకోడంవల్ల దానిని నిపుణంగా నిర్వహించుకోగలమని వూహించిన సమయంలో వుభయులూ ప్రత్యేక ప్రయత్నాలు విరమించుకొని, స్థలం విషయమై ఇంకటనైనా సమాధానానికి రావలసిందనీ మేము కోరుతున్నాము.

మాలూకు మైలులో మిత్రసేన

కలడాన్ లోయయందు శత్రువుతో సంఘర్షణ

క్యాండీ, నవం 1: ఉత్తరబర్మాలో 86 బ్రిటిషు డివిజను రైల్వేకూడాన నున్న రెండుమైళ్ల దూరం పురోగమించి మాలూకు 1 మైలులోకి చేరుకొనెను. మయోతిట్ ప్రాంతాన వైనా గస్తీకళాశాల భూమారుయాశాన్యంగ సహకారాన్యలు జరిపెను.

చిన్ కొండలలో టిడ్డిం, ఫోర్టు వైక్ రస్తాన తమ పురోగమనానికి అడ్డుగా నుండిన ఒక శత్రుస్థావరమును అయిదవ భారతీయడివిజను నిర్మూలించెను. టిడ్డి నుండి 12 మైళ్ల దూరంలో శత్రువుతో సంఘర్షణ జరిగినది.

అరకానులో పశ్చిమాభిముఖాదారులు పెలెట్వాన ఉత్తరాన శత్రువుతో పోరాడిన. చిండ్విన్ రంగానగల శత్రులయ్యలపై విమానదాడులు సాగెను. (అ. ప్రె)

అంతర్జాతీయ విమాన సర్వీసు మహాసభ

చికాగో, నవంబరు 1: నేడు (బుధవారం) అమెరికాలో సమావేశమైన అంతర్జాతీయ విమానసర్వీసు మహాసభ అమెరికా ప్రెసిడెంటుగా యాజులట్టు యీ క్రింది తీర్మానాన్ని పంచేశారు పరిశీలించాడు.

"తీర్మానాన్ని కూడా అమలు జేశాలనారు పంచుకొని పద్దులు నిర్ణయించుకొని ఎవరి ఆశాలన్ని వారు బాధించుకొనవలెననే ధోరణిలో యీ సభవారు చర్చలు చేయకుండుటకుగాక. అటువంటి దృక్పథాలవల్లనే యుద్ధాలకు కలహాలకు కారణమవుతూ ఉంటుంది".

అసలయిన భారతసమస్యలు

ఆర్థికాలేకాని రాజకీయం కానేకాదు

కార్మికనాయకుని అభిభాషణ

లండను, నవంబరు 1: పార్లమెంటు సభ్యుడు, మాజీ గనులమంత్రి, భావి బ్రిటిషు ప్రధానిగా పదేపదే నూచింపబడిన మహనీయుడు నయిన ఎమాన్యుయల్ షిన్వెల్ గారు తూసారి జరగబోయే కొత్త జనరల్ ఎన్నికలలో కార్మికవర్గం విజయదుందుభి మ్రోగించబోవుచుండడమే కాక అధికారబలం అర్జించి ఉద్యోగపదవీ నిర్వహణకుగూడా వచ్చితీరగలన్నదని జోస్యం చెప్పారు. కార్మికపక్ష కార్యక్రమం బ్రిటను అవసరాలమీదనే ఆధారపడి వుంటుంది కాని క్రాంతికరంగా మాత్రం ఉండనే ఉండదు అయన చెప్పారు.

భారతసమస్య ఆర్థికసమస్య

భారతసమస్య విశేషించి ఆర్థికమే కాని రాజకీయం కాదని షిన్వెల్లుగారి నమ్మకం. ఒక ఇంటర్వ్యూలో ఆయన ఇలా చెప్పారు:

"రాజకీయాలు ముడముని వేసుకొంటూ వ్యాపించిపోయి ప్రబలమవుతున్న విషయం నేను గుర్తిస్తున్నాను. ఇదిగో, మీ రాజకీయ వ్యవస్థాస్వరూపం ఇలా వుండవలెనని భారతీయ ప్రజలకు బోధించి చెప్పడం నాకూ సాధ్యంకానిపని; మరొకరికి ఇంకొకరికి కూడా సాధ్యంకానిపని అనికూడా నేను గుర్తిస్తున్నాను. అయితే, భారతీయప్రజల అసలయిన సమస్య యేమిటి? అది కాంగ్రెసుసమస్యా కాదు; లీగు సమస్య అంతకంటే కాదు. అది తక్కరకపు జీవితవిధాన పరిమాణ సమస్య; చవీ, సారమూ లేని చప్పిడి పిప్పితిండి సమస్య; చాలీచాలని వ్యవసాయపద్ధతుల సమస్య; చక్కగా తలదాచుకోవడానికి కూడా ఆస్కారంలేని గుడిసెకొంపల సమస్య! ఇవీ జారి సమస్యలు. ఈ సమస్యాపరిష్కారానికి కాంగ్రెసు సభ్యులుకానీ, ముస్లింలీగు సభ్యులుకానీ కేవల రాజకీయమార్గంగన్నా ఇంకొక మార్గాన్ని అంగీకరించరని నేను గుర్తిస్తున్నాను. మానవజేతు దృష్టికితోబడి, నేను వారితో ఏకీభవించలేకకూడా వున్నాను. నేను ఒక సోషలిస్టును. అంతర్జాతీయ వాదిని. భారతదేశ విమర్శకులంలో నేకాదు, ఈ దేశవిషయంలో కూడా నేను ముఖ్యంగా చూచేదల్లా జీవిత విధాన పరిమాణ సౌభాగ్యమే.

భారతదేశానికి మనకు ఇచ్చవలసింది చాలా వున్నది. మనకు భారతదేశం ఇచ్చవలసింది కూడా చాలా వున్నది. ఈ సమస్యా పరిష్కారానికి గనక మన మొక కొత్తదృక్పథం అవలంబించామంటే, ఉదాహరణకు, కాంగ్రెసూ లీగూ ఒకటిగాకలిసి మనమన్న వారితో చేరి భారతీయ ప్రజల జీవిత విధాన పరిమాణాన్ని ఎంతమట్టుకు పెంచవచ్చునో అంతమట్టుకు పెంచడానికి పూనుకొనే టట్టయితే, మనం సంపూర్ణంగా ఒక కొత్త దృక్పథాన్ని నెలకొల్పవచ్చును. అధికారముందంటే వుందంటే కోవడానికి పనికివచ్చే ప్రభుత్వంకాక నైతిక, సాంఘిక, సాంస్కృతిక కార్యాలకై అధికారాన్ని నిజంగా వినియోగించగలిగిన ప్రభుత్వమే భారతదేశానికి లభించగలదని నాఅభిప్రాయం.

కొత్త సమావేశంలో పార్లమెంటు ఆదరపాత్రోద్దరణకరమూ, భారతదేశంపట్ల సుముఖమూ అయిన ధోరణికి వచ్చితీరగలదనీ, జాతీయదృక్పథాభ్యుదయానికి ప్రత్యేకావకాశం కల్పించితీరగలదనీ నేను భావిస్తున్నాను.

పార్లమెంటుసభ్యుల శ్రద్ధ

ఇండియా లీగువారి పార్లమెంటరీ కమిటీలో పార్లమెంటు సభ్యులు ఒకరూ అర్దరూ కాక 44 మంది ఉన్నారనీ, దానికి బిల్లియం డోబీగారు చేర్మనుగానూ మాజీ గనుల పార్లమెంటరీ కార్యదర్శి యయిన డి. ఆర్. గ్రీన్‌ఫీల్డ్‌గారు సైను ఛేర్మనుగానూ ఉన్నారంటే విదేశానికి నిజంగా ఆశ్చర్యకరంగా ఉన్నది. భారతీయప్రజల జాతీయవిధానంతో ప్రత్యేకంగా ముడిపేసుకోకపోయినా వారి జాతీయ వాంఛితాలపట్ల శ్రద్ధాసక్తులు కలిగిన ప్రజాసామాన్యసంఖ్య తయేను బాగా పెరిగిపోయింది. ఇంకా పెరుగుతున్నది కూడా."

సాలోనికాను జర్మనులు ఖాళీచేశారు

బర్లిన్, నవంబరు 1: సాలోనికాను తాము ఖాళీచేసినట్లు నేటి జర్మన్ ప్రకటన తెలిపెను.

మిత్రసేనలు సాలోనికా చేరుకొన్నవని మిత్రకాంక్షలయ ప్రకటన తెల్లడించెను.

జర్మనులు ఏథెన్స్ దీవులు, దక్షిణ గ్రీసు ప్రాంతాలనుండి ఉపసంహరించినవుడు బ్రిటిషు నావలు 31 జర్మన్ యుద్ధనావలు తప్పతరనావలను ముంచివవని యీ దినం కౌమన్సుసభలో అడ్మిరాల్టి ప్రభువు అలెగ్జాండరుగారు తెలిపారు.

అనేక మిత్రనౌకలు కూడా దెబ్బతిన్నవి

ఫిలిప్పీన్స్‌పద్ద నౌకాయుద్ధం

వాషింగ్టన్, నవం 2: ఫిలిప్పీన్ దీవుల సమీపంలో జరిగిన నౌకాయుద్ధంలో అనేక అమెరికన్ నౌకలు సైతం నష్టపడినవని పసిఫిక్ నౌకాదళాధిపతి అడ్మిరల్ నిమిట్జ్ ప్రకటిస్తున్నాడు ఇదేసంఘటనలో 61 కి పైగా జపాన్ నౌకలు మునిగిపోవడం, దెబ్బతినడం సంభవించింది.

నష్టపడి మిత్ర నౌకలపేర్లను ఇప్పుడప్పుడే బయట పెట్టడానికి వీల్లేదట బయటపెట్టినట్లయితే శత్రువుపై ఆ పర్యవసానం ఉపయోగపడవచ్చునట.

అమెరికన్ 24-వ సైన్యం జపాన్ సేనలతీవ్రప్రతిఘటనను జయప్రదంగా ఎదుర్కొంటూ లేటీ దీవిలో ఉత్తరదిశను రెండుమైళ్లు పురోగమించిందని జనరల్ మెక్ ఆర్థర్ కార్యాలయ ప్రకటన ప్రథమ అశ్వారదళం లేటీ వాయవ్యతీరంలో కారిగారా దిశగా పురోగమిస్తున్నది. పలాయన మార్గాన్ని భద్రంగా వుంచుకొనే ఉద్దేశంతో జపానువారి కారిగారావద్ద తీవ్రప్రతిఘటన సాగిస్తున్నారు. ఆర్మోక్ ప్రాంతంలో జపానువారు ఇప్పటికీ అదనపు బలాలను ప్రయోగిస్తూనే వున్నారు. ఆర్మోక్ లేవులోని జపాన్ నౌకలపై లేటీ దీవిలోని ఆశ్రయాలనుంచి ఎగిరివెళ్లి మిత్ర విమానాలు దాడులు జరిపినవి.

ఫిలిప్పీన్స్ సమీపంలో తమ సేనలతో వున్న జపాను యుద్ధనౌకలకు తమ నౌకాబలాన్ని గురించి ఈ కింది వార్తను పంపినట్లు జపాను న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది:

"9 క్రూయిజర్లు, 4 డిస్ట్రాయర్లు డులాగా కాదద్దర; 7 యుద్ధపడవలు, 8 క్రూయిజర్లు, ఒక విమానవాహక నౌక లాంబాస్ ప్రాంతంలోనూ రెండు విమానవాహక నౌకలు సులువాన్ ప్రాంతంలోనూ వున్నవి."

శత్రువిమానాల నష్టం

గత 2 నెలలలో అమెరికన్ నౌకలు, నౌకాశ్రయాలు విమానాలు కలసి 2,594 జపాన్ విమానాలను కూల్చివేసినవని సమిట్జ్ ప్రకటన.

హంగరీలో రష్యనుల విజృంభణ

బుడాపెస్టుకు అనతిదూరంలో సోవియటు టాంకులు

మాస్కో, నవంబరు 1: హంగరీలో యిరువైపులనుండి బుడాపెస్టు మీదికి విల్చి-భిన్నమవ్వ సోవియటు బలాలు 60 మైళ్లదూరంలో ముందంజవేస్తున్నవి. హంగరీ ముఖ్యపట్టణానికి అనతిదూరంలో సోవియటు టాంకులు ఫిరంగులు దెబ్బతీయటానికి సిద్ధంగావున్న కారణమున అక్కడి జర్మన్ సేనలకు తుప్పు ఎక్కవను చున్నది.

నేటి జర్మన్ ప్రకటన యీలా చెలిపెను. హంగరీలోనికి కెక్షెమెట్ పద్దదాన్యాబు టిజానదులమధ్య పురోగమనం సాగించిన రష్యన్ బలాలలో తీవ్రపోరాటం సాగుచున్నది. డర్లాండులో దెబ్బతాకుటనే పోరాటం జరుగుచున్నది. ఫిన్లాండులో జర్మన్ ఉపసంహరణ కార్యము అనుకొన్నట్లు సాగుచున్నది.

సోవియటు అధ్యక్షుని సందేశం

మాస్కో, నవంబరు 1: రష్యనుసేనలు సాధించిన విజయములను సోవియటు అధ్యక్షుడు యం. కాలినిన్ గారు ప్రకటిస్తూ జర్మను భూభాగం మీద సోవియటు బలాలు, మిత్రసేనలు సంధించే రోజు అట్టే ఎక్కువదూరం లేదని చెప్పిరి. హంగరీ త్వరగలో లొంగిపోవునని అతడు జోస్యం తెలిపెను.

మిత్రజేశాల మధ్య చీలిక ఏర్పడునని నాజీలు ఆశిస్తున్నారు. కాని యుద్ధం గంలో వారికి పరాజయాలు ప్రాప్తిస్తున్నట్లే రాజకీయరంగంలో కూడా అట్టి ఓటమియే వారికి కలగును.

1943 డిశం 24 నుండి యీ సంవత్సరం సెప్టెంబరు 8 వ తేదీవరకు తూర్పు రంగంలో 10 లక్షలకుపైగా జర్మన్ సైనికులు నష్టమైనారని కాలినిన్ గారు తెలిపారు.

(రాయిటరు)

పాకిస్తాను ప్రతికూల సభ

లండనులో 6 తేదీ సమావేశము

లండను, నవంబరు 1: గ్రేట్ బ్రిటను నందలి భారతకాంగ్రెస్ వారుల సంఘమువారు తమ 6 వ తేదీన లండనులో పాకిస్తాను ప్రతికూల సభ జరిపెనని. వివిధ రాజకీయ పక్షములకు చెందిన పార్లమెంటు సభ్యులు సభలో పాల్గొనవలెనని ఆహ్వానం చేయబడినట్లు తెలుస్తున్నది. మరియు వాగ్వాదము చేసికొని భారతదేశమును విభజించవలెనని సూచనను ప్రతిఘటించిన కాన్సర్వేటివ్, లిబరల్ పార్టీ పార్లమెంటు సభ్యులను సభలో సుదన్యసింపవలసినదిగా సంఘమువారు కోరుట కిదియే ప్రథమము.

భారత అసెంబ్లీ

1 వ పేజీ తరువాయి

విరామ తీర్మానాన్ని పొడిగించే తోపివేశారు. అయితా గార్బాండ్ వద్ద లాయిగారు అదే చర్చించబడుతోందన్నట్లు దాని ప్రస్తావనతేగా సభవారు గొల్లున నవ్వారు. తీర్మాన ప్రతిపాదకులు ఆరోపణలు యథార్థంకావని సుల్తాన్ అహ్మద్ గారు ప్రభుత్వం తరపు సమాధానమిచ్చారు. అప్పటికి 5½ కొట్టింది. మధ్యాహ్నం ప్రతిపక్ష సభ్యులసంఖ్య పల్చబడింది. ప్రభుత్వపక్షం వారు అది చూచారు. చూచి, ఇక తమ మాటకు అడ్డువుండదని చర్చ ముగించండన్నారు. ప్రజాహిత జీవనం పవిత్రంగా వుండటానికే తామీ విరామాన్ని కోరాము గాని తమ తరఫున అసెంబ్లీలోకి లాగాలని ఇచ్ఛతో కాదని చర్చ ముగిస్తూ లియాకత్ ఖాన్ గారు సమాధానం చెప్పనిన్నారు. 50-38 ఓట్ల వ్యత్యాసంతో విరామ తీర్మానం వీగిపోయింది. ఓటు తీసుకొనుటకు అడగనూ అడగలేదు.

ప్రథమదినచర్య

న్యూఢిల్లీ, నవంబరు 1: అధ్యక్షులు సర్ అబ్దుల్ రహీంగారి అధ్యక్షతను సెంట్రల్ అసెంబ్లీ ఇవాళ సమావేశమైంది. సభ బాగా నిండుగానేవుంది.

విరామతీర్మానాలు

పంజాబుమంత్రి బర్తరపులో గవర్నరు అధికార దుర్వినియోగంలో గవర్నరు జనరల్ చర్యపుచ్చుకొనుదుకు విరామ తీర్మానం ప్రతిపాదించగోరుతూ దొంగతనం చేస్తూంటే చూస్తూ వూరుకుంటే దొంగకు తోడ్పడ్డట్టే నన్న సామ్యాన్ని లియాకత్ అలీఖాన్ గారు చెప్పారు.

ప్రభుత్వాలకు స్వతంత్రం ఇవ్వటమే భారతప్రభుత్వం చట్ట సంకల్పమనీ, అది గవర్నర్లకు గూడా చెందుతుందనీ అధ్యక్షులు అన్నారు. అదీగాక, ఆ సందర్భాల్లోగూడా గవర్నరు జనరల్ జోక్యం చేసుకొనే అధికారం స్వతంత్రంగావున్నా, ఆయన జోక్యం కలిగించుకోక, సభవారు జోక్యం పుచ్చుకోవాలని కోరటం ఆ చట్టాన్ని తొయ్యటమే అవుతుందని అధ్యక్షులు విరామ తీర్మానాన్ని తోసేశారు. ఇల్లాగే మరి 20 విరామ తీర్మానాలు అధ్యక్షులు, రాజప్రతినిధో నిరాకరించటం వల్లనేమి, సభ్యులే ఉపసంహరించుకోవటంవల్ల నేమి వెనక్కిపోయినవి.

రాజప్రతినిధి నిరాకరించిన వాటిలో ఒక విశేషమేమంటే వుంది. అధేదంటే భారతప్రభుత్వ విదేశాంగ కార్యదర్శి రాబర్ట్ బ్రాయబాబ్, ఫిలిప్పు భారత స్వాతంత్ర్యాన్ని బలపరిచినందువల్ల మా కయిష్టమని ప్రకటించిన వుత్తర ప్రశ్న సర్దార్ శాంతికింగ్ తేజాగారిది.

ప్రశ్నలకాలం

రైలు ఇంజనులు యుద్ధానంతరం బెంగాల్‌లోని కడ్రపరా, పాపులలో నిర్మించటానికి నిర్ణయించామని నవ్రంగారికి రవాణాసభ్యుడు సర్ ఎడ్వర్డ్ బెథాల్ గారు ప్రశ్నలకాలంలో సమాధానంచెప్పారు. సిగ్నల్స్‌లోగూడా సాలుకు 50 ఇంజనులు 20 బాయిలర్లు తయారుచేసే సౌకర్యాలుగూడా చేస్తున్నారనీ, తాతావారు యుద్ధానంతరకార్యక్రమంలో ఈ పరిశ్రమను నడపటానికి పూనుకుంటామన్నారనీ ఇంకా రాయబారాలు సాగుతున్నాయనీ చెప్పారు. అప్పా బెంగాల్ రైల్వే అమెరికాకు ఇవ్వలేదనీ కొన్ని పెట్టెలపై రైళ్లు నడిపేవారు. వారు పూనుకున్నారనీ సర్ జియావుద్దీన్ గారికి సమాధానం ఇచ్చారు. 1944-45 లో 255 పెద్దలైను ఇంజనులు 877 చిన్నలైను ఇంజనులు అమెరికానుంచి అనుపుకోవులు జేరంపై తెప్పించదలచామనీ ఇంతవరకూ 48 పెద్దలైను ఇంజనులు 174 చిన్నలైను ఇంజన్లు వచ్చాయనీ చెప్పారు.

అమెరికాలో భారతీయుల పౌరసత్వాల పాలించటానికి, సిటిజర్షిప్ వర్తకులకు ఇతర భారతీయులకూదారితే పరిగణి చాలనీ ఇంకేమీ ఏజెంటు గవర్నరు జనరల్ అమెరికాప్రభుత్వం చెబుతున్నారనీ, వారు సానుభూతితో పరిశీలిస్తున్నారనీ విదేశాంగ కార్యదర్శి లాల్చాంద్ గారికి సమాధానం చెప్పారు.

అడవాల్లపెట్టెలో మగవాళ్లు

జులై 28 వ తేదీన నాగపూర్‌నుంచి ఢిల్లీపోయే గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో ఫస్టుక్లాసు అడవాళ్లపెట్టెలో ఇద్దరు లేడీలతో ఇద్దరు యూరోపియనులు ప్రయాణించినమాట వాస్తవమేనా అని గోవిందదేశముఖ్ గారు అనగా అసంగతి ఇటీవ్వలో కనుక్కున్నారని సమాధానం వచ్చింది గార్డు వారిని దిగవలసినదిగా కోరినవిధాన అతిశయాగా పెరపర్చినందుకు బహుళాకరిస్తారా అనగా అయినపని అయిన చేసినందుకు బహుశూనం ఎందుకని ప్రభుత్వ సభ్యులకు సమాధానం చెప్పాడు. పోనీ అతిమొండిగా గార్డువ్వ్వడుకు శిక్షిస్తారాని బ్యాఫెలీఖాన్ గారనగా ఎవ్వరూ అల్లా చెయ్యమని సమాధానం చెప్పాడు.

కోర్ కమిషనర్ గాథ

కార్యవర్గప్రభుత్వానికు తెలియకుండా గవర్నరు జనరల్‌ను కోల్ కమిషనరు కోరినట్లు తీర్మానాన్ని పొడిగిస్తే తోపివేశారు. అయితా గార్బాండ్ వద్ద లాయిగారు అదే చర్చించబడుతోందన్నట్లు దాని ప్రస్తావనతేగా సభవారు గొల్లున నవ్వారు. తీర్మాన ప్రతిపాదకులు ఆరోపణలు యథార్థంకావని సుల్తాన్ అహ్మద్ గారు ప్రభుత్వం తరపు సమాధానమిచ్చారు. అప్పటికి 5½ కొట్టింది. మధ్యాహ్నం ప్రతిపక్ష సభ్యులసంఖ్య పల్చబడింది. ప్రభుత్వపక్షం వారు అది చూచారు. చూచి, ఇక తమ మాటకు అడ్డువుండదని చర్చ ముగించండన్నారు. ప్రజాహిత జీవనం పవిత్రంగా వుండటానికే తామీ విరామాన్ని కోరాము గాని తమ తరఫున అసెంబ్లీలోకి లాగాలని ఇచ్ఛతో కాదని చర్చ ముగిస్తూ లియాకత్ ఖాన్ గారు సమాధానం చెప్పనిన్నారు. 50-38 ఓట్ల వ్యత్యాసంతో విరామ తీర్మానం వీగిపోయింది. ఓటు తీసుకొనుటకు అడగనూ అడగలేదు.

20 లక్షల టన్నుల బ్రిటిష్ నౌకలు

హిందూమహాసముద్రంలో వున్నవని సోమర్విల్ ప్రకటన

వాషింగటన్, నవంబరు 2: ప్రస్తుతం హిందూమహాసముద్రంలో దాదాపు 20 లక్షల టన్నుల ప్రమాణంవరకు మిత్ర నౌకలు వున్నవని సర్ జేమ్స్ సోమర్విల్ ఈ రోజున పత్రికావ్రతినిధుల సమావేశంలో ప్రకటించాడు. ఫిలిప్పీన్ దీవులలో అమెరికన్ సేనలు దిగిన కారణం చేత. బ్రిటిష్‌వారి దూరప్రాచ్య నౌకాబల ప్రాధాన్యం బాగా తగ్గిపోయిందికదా అని ప్రశ్నించగా సోమర్విల్ ఇలా అన్నాడు.

"ఆదృష్టితో చూడడం సరియైన విషయం కాదు. బ్రిటిషువారుకూడా చేయిచేసుకుంటేనే గాని, జపాన్ అంతిమ పరాజయం సంభవించదు."

ఉద్యోగుల మార్పులు

మదరాసు, నవంబరు 2:

సి. శ్వేశ్వరశ్మంగారు, విశాఖపట్నం డ. డివిజను ఎగ్జిక్యూటివు ఇంజనీరు స్పెషలు డివిజను చీఫ్ ఇంజనీరుగ మార్చబడిరి. అక్కడున్న డి. రాజగోపాలనుగారు మదరాసు డిస్ట్రిక్టీఫ్ ఇంజనీరుగ మార్చబడిరి. వి. వెంకటసుబ్బయ్యగారు అసిస్టెంటు ఇంజనీరు శేషావతారంగారిస్థాన

ప్రొఫెసర్ సి. ఎం. శివరాంగారు

మదరాసు, నవంబరు 1:—

సుప్రసిద్ధ జ్యోతిషవిద్వాంసులగు ప్రొఫెసర్ శివరాంగారికి వారి జన్మదినోత్సవ సందర్భమున మిత్రులు విందు చేసిరి. సమావేశమునకు వై. యం. సి. ఏ. జనరల్ సెక్రటరీ జి. సోలమన్ గారు అధ్యక్షతవహించిరి. శ్రీమతి డాక్టర్ ఒ. వి. రాజు, ఎం. ఏ., పి. హెచ్. డి. గారు ప్రశంసాపత్రమును చదివిరి. శివరాంగారికి సికందరాబాదు మిత్రులొక వెండికప్పును, ఆయుర్వేదాశ్రమం ప్రాప్రయిటరు శ్రీ దేశికాచార్యులుగారొక పెద్ద కప్పును బహూకరించిరి. శ్రీ ఒ. వి. రాజుగారు జ్యోతిషమున శివరాంగారికి గల ప్రజ్ఞా విశేషములను ఉద్గడించిరి. అనేక చోట్లనుంచి అభినందన సందేశములువచ్చెను. శివరాంగారు మిత్రులకు ఉచితరీతిని సమాధాన మిచ్చినమిమ్మట లేనీటివిందుతో సమావేశము ముగిసెను.

నోటిఫికేషన్

డిపార్టుమెంటు ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్స్, మదరాసు.

1943 మద్రాసు సర్కారు కంట్రోలు ఆర్డరు 3 (VII) క్లాజు క్రింద జారీచేయబడినది.

కొల్లెగల్, గవర్నమెంటు సెంట్రల్ సిల్కు డిపోయందు లభ్యమైవున్న ముడిపట్టు 6-11-1944 తేదీనాడును తరువాత రోజులలోను ప్రతిరోజు పనులు 12 గంటలకు ప్రారంభమై బహిరంగవేలములో అమ్మబడును. అమ్మకమునకు కొరకు పట్టు మొత్తము, అమ్మకపువరతులు మొదలైనవి, కొల్లెగల్ సెరికల్చరల్ యెక్సటెన్షన్ గారినుండి తెలిసికొనవచ్చును.

ఏ. ఖలీలి,
కంట్రోలరు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, మదరాసు.

నోటీసు

ఇష్టేహార్ హాజరీ ప్రతివాది మజరియే అదాలతు ముఖ్తసీఫుసమస్థాన్ గద్వాల - వాకే బయిబులాను పండితుశేషిరెడ్డి బి. ఏ., యల్. యల్. బి., ముఖ్తసీఫు సమస్థాన్ గద్వాల-నంబర్ 8 కార్డు 170/1, 1358 ఫసలీ.

వాది:—రామాపురం లక్ష్మన్న సాకిన్, కర్నూలు.

బనాం

ప్రతివాది:—నాగప్ప వగైరాలు.

దావా - యిస్తేకరారహక్కుకి యామెకజ్జా అరాజీయాతు—

బసాం. (1) పెద్దబీచన్న వ॥ బీచన్నకులం యీడ్గి వయస్సు 33, వృత్తి వ్యవసాయం సాకిన్ రుదియాల్ మబురా ఖాతు ము॥ అరుగొంతులపాడు తా॥ కర్నూల్.

(2) చిన్నబీచన్న వ॥ లక్ష్మన్నకులం యీడ్గి వయస్సు 31, వృత్తి వ్యవసాయం సాకిన్ కర్నూల్.

(3) సత్యనారాయణ వ॥ లక్ష్మన్న కులం యీడ్గి వయస్సు 28, వృత్తి వ్యవసాయం సాకిన్ కర్నూల్.

ఇందువెంట మీకు తెలియచేయడ మేమన యీకోర్టునుండి మీపేర సమన్ జెల్లివుండెను. కాని మీరు చిక్కనందువల్ల మీపై సమన్ సర్వుకాలేదు కావున ఇందు మూలకంగా చెల్లడివేయడ మేమన మీరు ది 18 నవంబర్ 1944 సం॥ రోజు సోమవారం వుదయం (9) ఘంటలకు మీరే స్వతాకాని లేక పీడర్ ద్వారాకాని ఈకోర్టులో హాజరు వుండి తత్సంబంధమైన ఉత్తర్వు చెప్పగలరు. లేనట్లు మీపై లా మేరకు కేసు జరిపనయెడల మీకు యేలాటి ఆక్షేపణ వుండనేరదు. ఈరోజు ది 11 ఆగస్టు 1944 సం॥న నాయొక్క సంతకము మరియు కోర్టుముద్రతో జారీచేయనైనది.

ముంతజిం అదాలతు.

బహిష్కు విశారణముచేతనైన నరే 4. 5 మానములుగా నిలిచిపోయినవో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గం॥లో గుణము కన్పించును. చెరుపుచేయదు. బరీడు రు 2/8. సంతాన నిరోధమునకు "సర్పరి" శాశ్వతము రు. 3-0-0. తాత్కాలికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.

Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore. Calcutta.
Stockists:- Appah & Co., Esplanade, Madras.

ప్రత్యేక సూచన
గ్రామాల ఆస్తులవారు గవర్నమెంటు రిజిస్ట్రేషన్ వివరాలు తెలియక, గవర్నమెంటు రిజిస్ట్రేషన్ ఫీజులు
ఎన్. ఆర్. స్వామి సిద్ధాంతి తిరువన్నమలై

లోకప్రసిద్ధి పొందిన
పి. వి. రాజన్ అండ్ కంపెనివారి
శ్రేష్ఠమైన మదరాసు సత్యం
R. S. సుగంధ పొడుపొడి.
అన్నిటిలో సాటిలేనిది. ధర విదరములపై ప్రాయము.
తయారుచేసేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెనీ
అర్కోణం Arkonam, N. A. Dt

నెరుశనగ ధరను ప్రభుత్వం పెంచాలి

రైతుకు ఖర్చులుకూడ గిట్టడంలేదు

అత్తూరు, అక్టోబరు 24: గన్నవరం తాలూకా రైతుసంఘ అధ్యక్షుడు అట్లూరు శ్రీమన్నారాయణగారు యీ దిగువ ప్రకటన చేయుచున్నారు.

గన్నవరం తాలూకాలో పెట్టగామాదులు సుమారు 40 గలవు. యీ గ్రామములలో ప్రధానపంట వేరుశనగ. యీ వేరుశనగ కాయధర గత సంవత్సరము యీ రోజులలో మణుకు 1 కి 2-0-0 రు కి శేరం బరు మాసములో రు 2-5-0 కూడా వున్నది. యీ సంవత్సరము మణుకు 1 కి 1-0-0 రు కి పడిపోయింది. కలకత్తా మార్కెట్ ధర పప్పు బస్తా 1 కి 28-0-0 రు వున్నది. అంటే బస్తా కాయధర 14-0-0 రు వున్నది యింతి వ్యత్యాసముండుటకు కారణమేమిటో తెలియుటలేదు. దీనికి తగినట్లుగా యీ సంవత్సరము వ్యవసాయ ఖర్చులు పెరిగినవి. ఖర్చులు పోను రైతుకు మిగిలేది లేదుపోగా యింకా చేతిది తగిలే పరిస్థితులు వున్నవి.

ఖర్చులు గిట్టుట లేదు

ఈ దిగువ నదహాపించిన లెక్కలను బట్టి రైతుకు యేవిధంగా ఖర్చులు కూడా గిట్టడం లేదో చూపించుచున్నాను.

సగటున యకరము 1 కి 12 బస్తాలు వేరుశనగకాయ పండుతుంది. మణుకు రు 1-0-0 చొప్పున 12 బస్తాల ధర 48-0-0 రూ మాత్రం.

ఖర్చులు:— యకరము 1 కి బస్తా కాయ విత్తనంక్రింద పడుతుంది. బస్తా విత్తనం కాయ ధర రు 10-0-0. వేరుశనగ వేసే భూమిని 3 సార్లు దున్నవలసి యున్నది. మొదటి రెండుసార్లకు దుక్కిదున్నినందుకు బాడుగ ఖర్చు యకరానికి 1 కి రు 4-0-0 చొ॥ రెండుసార్లకు 8-0-0. మూడోసారి విత్తనం వేసేటప్పుడు దున్నినందుకు బాడుగ 5-0-0 విత్తనం వేసేటప్పుడు యకరానికి 4 గురు కూలీలు కావలసియుంటారు. బళ్ళెక్కక కూలికి 0-12-0 చొప్పున రు 3-0-0. కలుపు తీయుటకు కూలీ ఖర్చుగాని లేక పై పాటు చేయుటకు బాడుగ ఖర్చు గాని మొత్తం 10-0-0 వుంటుంది. పైరు పీకుటకు కూలి యకరానికి 10 మంది పడతారు. మనిషికి రు 0-12-0 చొ॥ 7-8-0 రు.

కోతబస్తా 1 కి 1-0-0 చొ॥ 12 బస్తాలకు రు 12-0-0 మొత్తం యకరానికి ఖర్చు రు 55-8-0.

రైతుకు వచ్చే ఆదాయం రు 48-0-0 అయ్యే ఖర్చు రు 55-8-0 రు 7-8-0 రైతుకు నష్టం వస్తున్నది. వేరుశనగకాయ కదపగైరా రెండవ పైరు వేద్దామా వద్దా, ఆ పైరు అటి పజావుగా వుంటే అదాయమునకూ, ఖర్చుకూ సరిపోతుంది. రైతులు కొనవలసిన వ్యవసాయ పనిముట్లు, యితర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినాయి ప్రభుత్వం కంట్రోలు చేసినప్పటికి సరియైన సప్లయి లేకపోవుటచేత బ్లాక్ మార్కెట్‌లో విపరీత ధరలకమ్ముచున్నారు వ్యాపారస్తులు, రైతు పండించే పంటకు ధర లేకుండా పోవుచున్నది.

వేరుశనగధర యిదేవిధంగా వుంటే వచ్చే సం॥ రమునుండి రైతులు వేరుశనగ వేయడం మానివేసి భూమిని బీళ్లుగా మాత్రమే వుంచుతారు. యీపరిస్థితి రైతులలో తీవ్ర ఆందోళన కల్గజేయుచున్నది. కావున ప్రభుత్వమువారు వెంటనే రైతుల స్థితిగతులను గమనించి మణుకు 1 కి 2-4-0 రు. నైనా కనీసం నిలకడగావుండేటట్లు చూడవలసినదిగా కోరుచున్నాను. యిందుకుగాను గ్రామరైతు సంఘాలన్నీ తీవ్ర ఆందోళనచేసి రైతుకు న్యాయమైన రేటు గిట్టేటట్లుగా చూడవలసియున్నది.

విశాఖపట్నం

అక్టోబరు 27: ఇచ్చట శ్రీయుత్కమంగమ్మగారి 8 యింట్లో జరిగిన డాబాలోట శ్రీ సహజ సమావేశమునందు విశాఖపట్నంజిల్లా సేవనల్ బార్ ఫ్రంటు అధ్యాపకురాలు శ్రీమతి తెన్నేటి వెంకటరమణమ్మగారు "హిందూ న్యాయశాస్త్ర సవరణచట్టము"లోని ముఖ్యాంశములగూర్చి ప్రసంగించిరి. మిసెస్ ఎ. జి. దేవబాహుగారు రెడ్ క్రాసు కార్యనిర్మాణమునుగూర్చి ఉపన్యసించిరి.

నరసరావుపేట

అక్టోబరు 29: జిల్లాజడ్జి శ్రీ రామకృష్ణన్ గారు యీ పట్టణ జిల్లా మునసబు కోర్టు తనిఖీనిమిత్తము యిచ్చటకు రాగా, స్థానిక ఆఫీసర్ల క్లబ్బువారు శ్రీ జడ్జిగారి గౌరవార్థం శ్రీ పి. పౌరయ్యగారి మేడలో నిన్న అల్పాహారవిందొకటి యిచ్చిరి.

బళ్ళారిజిల్లా రైతుసభ

రాయదుర్గంలో సమావేశం

రాయదుర్గము, అక్టోబరు 31: నిన్న సాయంత్రం రాయదుర్గ గ్రామమున, అనంతపూరు జిల్లా రైతు సంఘాధ్యక్షుడు టి. నాగిరెడ్డిగారి అధ్యక్షతను బళ్ళారి జిల్లా రైతుసభ జరిగెను. వివిధ తాలూకాల నుండి ప్రతినిధులు నేకులు వచ్చిరి. కర్నూలునుండి సంస్కృతిదేశము ఒకటి వచ్చినది. స్థితిలావస్థలో నున్న రామదుర్గకోట బురుజులమీద ఎర్రజండాలు కట్టిరి. బాలికల పాటల అనంతరము విద్యాసాగర్ విశ్వం గారు గ్రామచావడి నుండు ఎర్రజండా ఉత్సవము జరిపి, రైతులందరు ఆ జండాక్రింద ఏకమవసలెననిరి. ఈ జండా క్రిందనుండే రక్షియనులు జర్మనులను నిరోధించి రనిరి.

ఆహ్వానసంఘాధ్యక్షుడు చిన్నప్ప అన్నయ్యగారు, తుంగభద్ర ప్రాజెక్టు తక్షణం అమలు జరుపవలెననీ, బళ్ళారి కరవు ప్రదేశాలలో రైతులు ఎక్కువబాధల నుభవించుచున్నారనిరి. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి ముక్కామల నాగభూషణముగారు సభను ప్రారంభించిరి. కాంగ్రెసు నాయకులను విడుదలచేయవలెనని, పాకిస్థాన్ ఫాసిస్టులప్రతికూలు రుడరనీ, పాకిస్థానూ, భారతీయుక్త రాష్ట్రకోరికలకు ముస్లిమ్ సంస్కృతి అభివృద్ధి నిమిత్తమై కోరబడుచున్నదనీ ప్రభుత్వ ధాన్య నేకరణ విధానమును జయప్రదముగాచేయవలెనని రైతులను హెచ్చరించిరి. కొన్ని కొన్ని ప్రాంతములకు ఎక్కువ రేవనులు నిచ్చుట కూడ దనిరి.

అధ్యక్షోపన్యాసం

పిమ్మట అధ్యక్షుడు తమ ఉపన్యాసములో రాయలసీమ రైతు అర్థికముగా ఎంత వెనుకబడియున్నాడో తెలుపుచూ కరవు సమయములో పన్నులకొట్టుపని వ్యర్థమని తాత్కాలికమైనదని తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణము వెంటనే జరగవలెననిరి. రైతులు ఫిర్కా సంఘములు స్థాపించి సభవారి నర్మములను ప్రచారము చేయవలెననిరి. ముఖ్యముగా గాయకుల విడుదల జాతీయ ప్రభుత్వ స్థాపనకై రైతులకు మంచిధర వచ్చేటట్లు మొదలైన పాటి నిగురించి ప్రత్యేక కృషి జరుపవలె ననిరి.

తీర్మానాలు

మరణించిన దేశనాయకులకై నివాళి ముగు వెబ్బు నాయకులను నిర్బంధము నుండి విడుదలచేయవలెనని ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించిరి. మద్రాసు ప్రభుత్వ ధాన్య సేకరణ విధానమును విమర్శించుచూ మధ్యవారి లాభము జొన్నల బస్తా 1-కి రు. 2-8-0 లాభము గిట్టుతున్నదని రు. 1-9-8 కి తగ్గించవలెనని, జొన్న బస్తా ధర రూ 13-9-8 లుండవలెనని తీర్మానించిరి. వెల్లుపు గానుగల మీద పన్ను విధించ వద్దని జిల్లా బోర్డును కోరిరి. ఒంగోలు గంజి రాయిల సీమకు పశువులు రాకూడదను నిషేధమును తొలగించవలెనని రైతులకు చవుక ధరలకు, పనిముట్లు, విత్తనములు సప్లయి చేయవలెనని తీర్మానించిరి. జిల్లా సంఘమునకు కే. హనుమంతరెడ్డి అధ్యక్షుడుగను, వెంకటరామప్ప కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

వేండాపురం

ధర్మవరం, అక్టోబరు 30: నిన్న పాయంకాల మీతాలూకాలోనిదేన వేండాపురము అను గ్రామమునందు రైతుకౌర సంఘపు ఆరోగ్య కేంద్రమును అనంతపురంజిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. రామచంద్రనుగారు (ఐ. సి. ఎస్) ప్రారంభించిరి. నన్నని దుచెఱువులో సాయంకాలము శ్రీ చెన్నకేశవస్వామి తెప్పయుత్సవము వైభవముగా జరిగినది.

ఇచ్చట స్టేషనరీ కలెక్టరుగా నుండిన శ్రీ గోవిందరెడ్డిగారు అనంతపురముజిల్లా కలెక్టరు ఆఫీసులో మార్పు చేయబడిరి. వీరిస్థానమున శ్రీ సి. రామాచార్యులుగారు నియమింపబడిరి.

మదనపల్లి

అక్టోబరు 29: 'జాతీయపతాకము, జాతీయదుస్తులు, జాతీయగీతము మొదలగునవి వున్నట్టుగ జాతీయాహారము కూడా దేశానికి అవసరము' అని నిన్నటిదినం కళాశాల హాస్టల్ వివిధసంఘాల ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ బి. ఆర్. కుమార్ ఎం. ఎ. (ఆక్సన్)గారు చెప్పిరి.

శ్రీ గురురాజారావ్ సంగీతము వినిపించెను. జెనరల్ కార్యదర్శి శ్రీ డి. వి. గోవిందరావుగారి అభివందనాలతో సభ ముగిసింది.

భీమవరం

అక్టోబరు 25: బుధవారం భీమవరంలో ఏలూరు శ్రీ కృష్ణా థియేటర్సు వారి పాండవోద్యోగ విజయములు నాటకము ప్రదర్శింపబడెను. అందు శ్రీ కృష్ణపాత్రధారి చింతల సూర్యనారాయణమూర్తిగారికి సత్కారంపబడెను. అర్జునిపాత్రధారి ధర్మరాజుపాత్రను, పంచాంగంవారు అర్జునపాత్రను, మాధవపెద్దివారు దుర్యోధనపాత్రను, మద్దాలివారు భీమపాత్రను ధరించిరి.

కృష్ణాజిల్లా చేనేత పారిశ్రామికులసభ

పెడనలో సమావేశం

బందరు, అక్టోబరు 30: కృష్ణాజిల్లా చేనేత పారిశ్రామికుల ప్రథమ మహాసభ నిన్న సాయంకాలము పెడన సినీమాహాలు నందు శ్రీ ప్రగడ బాలనారాయణగారి అధ్యక్షతక్రింద జరిగెను. జిల్లా టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరు శ్రీయుతులు అబ్రహాముగారు సభా ప్రారంభోత్సవము జరుపుచు ప్రస్తుతం ఉన్న మగ్గాలుగాక క్రొత్తవి ఏర్పరుచుటకు వీలులేదని పై అధికారులు తెలుపుచున్నారని చెప్పి వాటి జాబితాను తమకు పంపమని హెచ్చరించిరి. నూలు సప్లయికి రేషనింగుకార్డులు తయారుకాగానే నూలు సప్లయి క్రమముగా ఉండునని, పారిశ్రామికులు తమ కుటుంబమువారిచే తయారుచేయుచు గుడ్డ అమ్మకమునకు లైసెన్సు అవసరం లేదనిరి.

శ్రీ ప్రగడ కోటయ్యగారు (రాష్ట్ర సంఘ కార్యదర్శి) ఉపన్యసించుచూ ప్రస్తుత యుద్ధావసరములబట్టి పారిశ్రామికులకు పూర్తి పని లభించుచున్నదని సంతోషమువల్ల ప్రయోజనములేదని యుద్ధానంతర పునర్నిర్మాణములో విదేశీయులు నూలుబట్టలను దేశములోనికి దిగుమతులు చేసి మనవృత్తులను నాశనముచేయు ప్రయత్నించుచున్నారు. కాన, మనకు జాతీయ ప్రభుత్వము ఏర్పడి కుటీర పరిశ్రమలకు రక్షణయిస్తేగాని పారిశ్రామికులకు జీవనోపాధి జరుగదని తెల్పిరి.

శ్రీయుతులు కూరాల్ల వీరభద్రయ్య, యర్రా త్రిమూలపాణి, గుడిపెట్ల గంగరాజుగార్లు సంఘాభివృద్ధికిగూర్చి సలహా నొసంగిరి. శ్రీయుతులు భట్టరుకుమారస్వామి, పేరికెట్టి పానకాలుగార్లు సభ్యులను తాలూకా గ్రామసంఘాలను వెంటనే స్థాపించి జిల్లాసంఘముతో తోడ్పడవలెనని హెచ్చరించిరి.

సభను ముగిస్తూ అధ్యక్షులు ఖద్దరుగృహపరిశ్రమవల్ల చేనేతపారిశ్రామికులు ప్రస్తుతస్థితిలోనుండగలుగుటకు కాంగ్రెసు సంస్థయే కారణమగుటవల్ల ఆ సంస్థయందు అభిమానముండవలసి యున్నదనీ, కాంగ్రెసు మిగత రాజకీయ పార్టీలలో చేరక మెజార్టు తమ వ్యక్తిత్వమును నిలుపుకొనవలె ననియు, పారిశ్రామికులు ఖద్దరు, చేనేతబట్టలనే తప్ప యితరదుస్తులను వాడవల దనిరి. శ్రీ భట్టరుకుమారస్వామి వందనములతో సభ ముగిసెను.

బందరు

జిల్లా కార్యనిర్వాహకవర్గమువారు ఈ దిగువ వారు ఎన్నుకొనబడిరి:

అధ్యక్షులు శ్రీ భట్ట కుమారస్వామిగారు, ఉపాధ్యక్షులు శ్రీ తిరువీధుల వెంకటరత్నంగారు, కార్యదర్శి శ్రీ పేరికెట్టి పానకాలుగారు, కోశాధికారి శ్రీ నండిం సీతారామయ్యగారు, 17 మంది యితర సభ్యులు ఎన్నుకొనబడిరి.

పండితఅభినందనసభ

విజయనగరం, అక్టోబరు 30 శ్రీ పేరి లక్ష్మీనారాయణ శాస్త్రులవారికి మహామహోపాధ్యాయ బిరుదమువచ్చిన సందర్భములో వారిని అభినందించుటకుగాను మహారాజావారి సంస్కృతకళాశాల భవనమున, విజయనగరం సబ్ కలెక్టరు ఎస్. ఎ రామకృష్ణన్ గారి అధ్యక్షతను సభజరిగెను. పురప్రముఖులనేకులు వచ్చిరి.

అధ్యక్షులు ఉపన్యసించుచూ మనదేశమున సంస్కృత పండితుల స్థితి చాల హీనమైయున్నదనియు, పాశ్చాత్యదేశములలో యిట్టిభేదము లేక అన్నిశాఖలలోని వారికొకే గౌరవ మొసగుచునియు, ప్రతి హైందవుడు సంస్కృతభాష నేర్చుకొనవలెననిరి.

పిదప విజయనగరరాజుగారు, ద్వారకాభిమానిపాటి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు సంస్కృతభాషయం దభినందనపద్యమును చదివిరి. జిల్లా కాలేజి, పట్టుతాపితాలూ ఈ యభినందనపత్రమును శ్రీ శాస్త్రులవారికి అధ్యక్షులచే సమర్పింపబడెను.

శ్రీ పానకాలరంగారావుగారు, పేరి వెంకటేశ్వరశాస్త్రులు గారు వ్యాకరణప్రభాకరాచార్యులు చక్కగ వ్యాకరణ శాస్త్రములు గర్గనుత్వము, అదనపు బోధమువలన మిళితిన శాస్త్రముల సుగమత్వమును గూర్చి చెప్పుచు, శ్రీ శాస్త్రులవారు జ్ఞాని-జనకమహర్షి వంటివారనిరి. అనుణాచలంశాస్త్రిగారు, నాదుపల్లి శేషావతారము, వి. అప్పలనరసింహ పద్యములను చదివిరి. అయ్యగారి సోమేశ్వరశర్మ వీణ వాయించెను. మహారాజ సంస్కృతకళాశాలా ప్రాచ్యవిద్యాపరిషత్సభ్యులు తమ తరఫున జయపత్రము జహూకృతిగా సమర్పించిరి.

అనంతరము శ్రీ శాస్త్రులవారు వ్యాసమధురముగా ప్రతివచన మొసంగిరి. శ్రీ శాస్త్రులవారు కర్నూలులో సుత్తమవిద్యార్థికి ప్రతి సంవత్సరము పారితోషికముగా శ్రీ కొకొగారు సమర్పించుటకై రు. 501/- నిధానమును, సంస్కృత కళాశాలకు సమర్పించిరి.

పిదప సంస్కృతమున, కృష్ణశాస్త్రి నివేదనము కావ్యదర్శి పస్పా వేంకటశాస్త్రిచే నివేదింపబడి సభ ముగింపబడెను.

దివిసీమలో కట్టెలకరువు

వెంటనే ఒక డిపో తెరుచుట అవసరం

అవనిగడ్డ, అక్టోబరు 29: శ్రీ కె. సుబ్రహ్మణ్యముగారి రిట్లు వ్రాయుచున్నారు.

అవనిగడ్డలోను, పరిసరగ్రామములలోను కట్టెలు లేక ప్రజలు అమితమైన యిబ్బందిపడుచున్నారు. ఈ యిబ్బంది సుమారు రెండు మాసములబట్టి అధికముగా ఉన్నది. యీ విషయమును అధికారులకు తెలియప్పినమీదట దివితాలూకా తహశీల్దారుగారు అవనిగడ్డగ్రామంలో ఒక డిపోను పెట్టి రేషన్ పద్ధతులమీద ఒక సెలరోజులు కట్టెలను అమ్మించిరి. కాని ఏ కారణముచేతనో సదరు డిపోను మూసివేసినారు. వెంటనే అచ్చట నిల్వయున్న కట్టెలను యావస్తు బందరుకు లారీమీద తోలిస్తూ అవనిగడ్డలోను పరిసరములలోను కట్టెలను రేషన్ పద్ధతులమీద గాని విడిగాగాని అమ్మగూడదని ఆర్డరు వేసినారు. సదరు విషయమును శ్రీ దివితాలూకాదారువారికి ప్రజలు చెప్పకొనగా పై ఆర్డరు కలెక్టరుగారిది గాని తమది కాదని చెప్పిరి. యింకనూ విచారించగా కట్టెలకు స్పెషల్‌గా ఒక తహశీల్దారుగారిని జిల్లా కలెక్టరు నియమించిరనిన్నీ, యిప్పుడు కట్టెలమీద వారికి అధికార మున్నదని తెలిసినమీదట ప్రజలు వారిని కలుసుకొని కట్టెల యిబ్బందిని గూర్చి మనవి చేసిరి. అప్పుడు వారికి మచిలీపట్నం ఏరియా ప్రజలకు కట్టెలు సప్లయి చేయుటకే అనుమతియున్నదిగాని యితర పరిసర గ్రామప్రజలకు సప్లై చేయుటకు వీలు లేదని వారు చెప్పిరి. వెంటనే ఈ యిబ్బందినిగూర్చి శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరుగారికి మహజరు పంపినాము. సమాధానము లేదు. టెలిగ్రాము యిచ్చినాము. సమాధానము లేదు. మళ్లీ మహజరు పెట్టినాము. సరల టెలిగ్రాము యిచ్చినాము. ఎంత గోలచేసినను యింతవరకు ఏ విధమైన ఆర్డరు పంపియుండలేదు. కాని ప్రజలు అంతకంతకు కొంపలు ఊడతీసి, కట్టెలక్రింద కలపను ఉపయోగించుకొనవలిసిన గతి వచ్చినది. అవనిగడ్డకు సుమారు 15 మైళ్ల దూరములో కట్టెల అడవి యుండగా, యిచ్చటి ప్రజలు యింత యిబ్బంది పడుచుండగా గవర్నమెంటువారు యింత నిర్దయ ప్రజలయందు చూపటములో అర్థములేదు. యికనైనను యిచ్చటి ప్రజలబాధను కనిపెట్టి వెంటనే యిచ్చట ఒక డిపోను పెట్టి పరిసర గ్రామములకు అవనిగడ్డకు కట్టెలను ఏ పద్ధతుల మీదనైన అమ్మించవలసినదిగా గవర్నమెంటువారి కోరుచున్నాను.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషను

కమ్యూనిస్టుల ప్రాబల్యము లేదని కార్యదర్శి ప్రకటన

బందరు, అక్టోబరు 31: ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషను కార్యదర్శి శ్రీ ఎస్. వి. నరసయ్యగారొక ప్రకటన గావించుచు సదరు ఫెడరేషనులో కమ్యూనిస్టులకు ప్రాబల్యము కలదను వార్తలు అసత్యమని చెప్పుచున్నారు. ఆంధ్ర రాష్ట్రీయ విద్యార్థి ఫెడరేషను ఆంధ్ర విద్యార్థుల యభివృద్ధికై కృషి సల్పుచున్నదను విషయము అందరికి తెలిసియే యున్నది. అది ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసంస్థ లన్నిటికంటె పెద్దదైనది. సభకు హాజరైన 478 మంది ప్రతినిధులు, ప్రేక్షకులు కమ్యూనిస్టులనట లేవలము హాస్యాస్పదము' అని ఆయన చెప్పుచున్నాడు.

సభ మధ్యలో హఠాత్తుగా గలభాతో ముగిసెనని కొన్నిపత్రికలలో ప్రచురింపబడిన వార్త విషయమై శ్రీ నరసయ్యగారిట్లు చెప్పుచున్నారు: ఈ వార్త అసత్యము. నిజమేమన, కొద్దిమంది సభా కార్యక్రమమునకు అడ్డుతగుల ప్రయత్నించిరి. కాని వారు వెలుపలికి పంపివేయబడిరి. తరువాత సభవారు తమ కార్యక్రమమును నిర్వర్తించిరి. .యు. ప్రె.

ఆంధ్రవిద్యార్థి కాంగ్రెస్ సభ వాయిదా

బందరు, అక్టోబరు 31: ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ సభ నవంబరు 10, 11 12, తేదీలలో జరగునని యిదివరలో ప్రకటించియుండిరి. కాని సభ ఆ తేదీలలో జరగదు. వాయిదాపడినది. ఎప్పుడు జరుగునో తరువాత ప్రకటింతురు. .యు. ప్రె.

ప్రజలు యింత యిబ్బంది పడుచుండగా గవర్నమెంటువారు యింత నిర్దయ ప్రజలయందు చూపటములో అర్థములేదు. యికనైనను యిచ్చటి ప్రజలబాధను కనిపెట్టి వెంటనే యిచ్చట ఒక డిపోను పెట్టి పరిసర గ్రామములకు అవనిగడ్డకు కట్టెలను ఏ పద్ధతుల మీదనైన అమ్మించవలసినదిగా గవర్నమెంటువారి కోరుచున్నాను.

ఏలూరులో కళాశాల స్థాపన

మునిసిపలుసంఘం తీర్మానం

ఏలూరు, అక్టోబరు 31: నేటి ఉదయం శ్రీ రా. సా. రామరాజు వెంకట్రావుపంతులుగారి అధ్యక్షతక్రింద జరిగిన ఏలూరు పురపాలక సంఘ సమావేశమందు సంఘ బజారు పురపాలక సంఘము తరఫునసే, ఏలూరులో 1945-46 అకాడమికు సంవత్సరమునుండి సెకండు గ్రేడు కాలేజీ నొకదానిని, ప్రజాసహాయముతో నెలకొల్పుటకు నిర్ణయించి, అట్లు కాలేజీ ప్రారంభమునకు వలయు అఫిలియేషన్ రికగ్నిషన్ దరఖాస్తు ఫారమును అంగీకరించి, శ్వేతవిద్యాలయాధికారుల దరఖాస్తును పంప నిశ్చయించిరి.

హిందూపూరు ప్లేగుస్థితి

తగ్గుముఖము పట్టినది

అక్టోబరు 31: అనంతపురం జిల్లాకలెక్టరుగారగు శ్రీ టి. ఎస్. రామచంద్రన్ ఐ. సి. ఎస్. గారు నేడు ఉదయము 10 గం॥ హిందూపురమువచ్చి, స్థానిక అస్పత్రిలోని ప్లేగు మెడ్లలో గల రోగులను పరిక్షించి హెల్తు క్యాంపులను చూచిరి. మా విలేఖరి కలెక్టరుగారిని చూడగా హాస్పిటలులో "సీరం" ట్రీట్ మెంటు అధికమైన ఖర్చుతో ప్రభుత్వమువారు నిత్యము ప్లేగు తగిలినవారికి యిచ్చుచున్నారనియు, యింకను ఆర్థికంగా ప్లేగువల్ల కష్టపడుతున్నవారికి అహోరాత్రగాది సౌకర్యము లొసగను. ప్లేగు నివారణ సంఘమువారికి యింకను కొంత ధనసహాయము చేయుటకు తాముకూడ తోడ్పడెదమనియు తెలిపిరి.

ప్లేగు తీవ్రత కొంచెము తగ్గి వారము నకు 4, లేక 5 కేసులు జరుగుచున్నవి.

శ్రీ అవుటపల్లి నారాయణరావుగారు

బెజవాడ, అక్టోబరు 31: శ్రీ నారాయణరావుపంతులుగారు ఢిల్లీలో పక్షవాతము వచ్చి బెజవాడ చేరి ప్రస్తుతము డాక్టరు గూడూరు నియ్యగారు చికిత్సచేయుచున్నారు. కొంతతరకు ఆరోగ్యము చేకూరినది. విశ్రాంతి ఎక్కువ అవసరమని డాక్టర్లు సలహానిచ్చిరి. యీ దినమే గుడివాడ వెళ్లినారు.

సహాయకారియా నష్టకారియా?



భారతదేశపు భవిష్యత్తుకు ఈనాడు అత్యంతావసరమైనది పొదుపరితనము. ఈ యుద్ధకాలంలో దేశంలో కొనుగోలు శక్తి అధికంగా ఉంటున్నది. కొనుగోలు శక్తి అంటే ధనము, నగదు, రూపాయలు, పొదుపు ఉంటే అధికతరంగా ఉన్న యీ కొనుగోలు శక్తి, అంటే, మిగిలిపోయే రూపాయలు, మీకున్ను దేశానికిన్ని చాలామేలు చేయగలవు. అజాగ్రత్తగా లెక్కలేకుండ ఖర్చు చేసేస్తే అందువల్ల చాలా అపకారం జరుగగలదు. వస్తువుల ధరలు అపరిమితంగా పెరిగి పోగలవు. యుద్ధకాలపు ఇండియాలో వస్తువుల కొరత యేర్పడియున్నది. వస్తువుల అక్కర తగ్గకపోతే ధరలు హెచ్చుగానే ఉండి పోవును. కంట్రోలు పద్ధతుల వలన ధరలు పెరిగిపోకుండా ఉన్నవి. కాని, ధరవరులు పెరిగిపోకుండా చేసే ప్రయత్నంలో మీరు చేయగల సహాయమంతా కావలసియున్నది.

వివేకంతో కూడిన పెట్టుబడులు పెట్టండి: నగల మీదను, భూములమీదను, ఇండ్లమీదను, తయారు చేయబడే సామగ్రి మీదను, యితర వస్తువుల మీదను డబ్బు పెట్టుబడి పెట్టకండి. ఈరోజులలో అత్యుత్తమమైనవీ భద్రమైనవీ పెట్టుబడులు ఏవంటే, ఇన్సూరెన్సు (భీమా), సహకారసంఘాలు, సేవింగ్సుబ్యాంకు అకౌంటు, లేక, పోస్టాఫీసు సేవింగ్సుబ్యాంకు-వీటిలో డబ్బువేయడం అన్నిటికంటే సర్వోత్తమమైనది, ప్రభుత్వ బుణాల లోనో, దేశీయ సేవింగ్సు సర్టిఫికేట్సులోనో మీధనం వినియోగం చేయడమే.

పొదుపులోనికి మీరువెళ్లి ఏదైనా కొనదలచినప్పుడల్లా ఈప్రశ్న ఆలోచించుకొండి "నిజంగా నాకు ఇది అవసరమేనా?" స్వయం నిరాకరణవలన మీరిప్పుడు ధరలు తక్కువగా ఉండేటట్లున్ను, డబ్బువిలువ ఎక్కువగా ఉండేటట్లున్ను చెయ్యడానికి తోడ్పడతారు. మీడబ్బు కూడా మిగులు కొన్నవారవుతారు.

వీల్లైనంత ఎక్కువగా కూడికే చెయ్యండి. మిగిల్చినదంతా పెట్టుబడి పెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1111 TG.

జ్యోతిష చక్రవర్తియైన ప్రొఫెసర్ సి. ఎం. శివరాంగారికి వారి జన్మదిన సందర్భమున ఓ. వి. రాజుగారు కప్పును బహూకరించుచు,

వారక్కడ ఉన్నారు

జాప్సను మాయచేసిన సుబేదారునకు ఐ. డి. ఎస్ ఎం. బహుమతి

బర్మాలో ప్రతికినను, భారతసైనికుల పాలాసం జపానువారిని మాయచేస్తున్నది. 15 వ సంజాలు దగానికి నెందిన సుబేదారు సుల్ నహీన్ ఈమధ్య జరగ శత్రుశిబిరం మొక్కడ వున్నదో చూచి రావలసిందని తన సైనికులతో పంపబడ్డాడు.

వారు సమాచారం తెలుసుకొనివచ్చారు. తిరిగివస్తుండగా, శత్రువరాణా దళం ఒకటి సమీపించడం సుబేదారు చూచాడు. వెంటనే అతను ఆతని సైనికులు చాటుగా దాగాను.

శత్రువులు లారీ సమీపించగానే ఈ సైనికులు కాల్పులుచేశారు. లారీ కంగారుపడి పల్టీకొట్టి పడిపోయింది. లారీలోని 20 మంది జపానువారిలో కొద్దిమంది మాత్రం తప్పించుకొని పారిపోయారు. ఈ సుబేదారుకు ఇండియన్ డిస్టింగ్విష్డు సర్వీస్ పతకం ఇవ్వబడింది.

ఇటువంటి సైనికులతో కలిసి పనిచేయాలని వుంటే, భారతసైన్యంలో చేరడం గురించి ఏ రిక్రూటింగు వుద్యోగినైనా వివరాలను అడగండి. 11

ప్రకటన

సినిమా ఆపరేటర్లకు పరీక్ష

సినిమా ఆపరేటర్ల పరీక్షయోక్క

ఆరవ సెమిస్టర్ 1945 జనవరి 22-వ తేదీన మద్రాసులో ప్రారంభమగును. దరఖాస్తులు తీసికొనుట ఆఖరు తేది 1944 డిశంబరు 15-వ తేదీ అయివున్నది. నిర్ణీతమైన దరఖాస్తు ఫారములు, దరఖాస్తు రూపువగయిరా మద్రాసు, మౌంట్‌రోడ్, 19 ఏ, వున్న రోడునందున్న సినిమా ఆపరేటర్ల పరీక్షకుల గవర్నమెంటు బోర్డు సెక్రటరీగారికి, తమ స్వంత అడ్రసుగల కవరుపై కిళ్లలు అంటించి వ్రాయుతూ వ్రాసికొన్నచో, సప్లయిచేయబడును.

మద్రాసు, 3-11-1944. } ఆర్డరున శెక్రటరి.

పిల్లకు కావలసిన బిస్కట్లు కొంటానికి ఆది యెట్లా వుంటుందో అని తల్లి గుండెగా రుచి చూడనక్కరలేదు. బ్రిటానియా బిస్కట్లు, రుచిగాను, పోషణప్రదంగాను వుంటవి. కనుక, వాటిని కొనగలిగిన వాళ్లు అందరు బ్రిటానియా బిస్కట్లనే కొంటారు.

మంచిగా ఇవ్వడానికి అత్యావశ్యకమైనవి

బ్రిటానియా బిస్కట్లు

ఒక ప్రాచీన వైద్యము

ఈ విధముగనే మంచి సమాచారములు విస్తరించుచున్నవి

ఉడ్ వర్డన్ గ్రైప్ వాటర్ బడ్డలను బాగుగా రక్షించుచున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

"పాపలతో పోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్ వర్డ్సు గ్రైప్‌వాటర్. కాబట్టి తమ బిడ్డల క్షేమంకొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను. ప్రసిద్ధమైన యీ ఔషధము సరిగా సరఫరా యగుచున్నది. మీ డీలరు నడుగుడు.

I-WW111-117 TEL W. WOODWARD LTD LONDON ENGLAND.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.

అన్నివర్గాల అభివృద్ధికై కృషి సలుపవలెను

ఉత్కళవిశ్వవిద్యాలయ ప్రారంభోత్సవం — ఒరిస్సా గవర్నరు ప్రసంగం

(స్వకీయ విలేఖరి)

కటక్, నవంబరు 1: ఉత్కళ విశ్వవిద్యాలయానికి ప్రథమ చాన్సలరైన గవర్నరు సర్ హెచ్. థారన్ లూయీగారు నేటిదినం సదరు విశ్వవిద్యాలయానికి లాంఛనంగా ప్రారంభోత్సవం చేసిరి. ఈ ఉత్సవానికి చాలామంది పెద్దపెద్దలు వచ్చివుండిరి. ఈ ఉత్సవసమావేశం రెవెన్షా కాలేజి అసెంబ్లీ హాలులో జరిగింది. ఈ రాష్ట్రం తాలూకు ప్రారంభోత్సవం కూడా 1936 లో ఈ హాలులోనే జరిగింది ఈ సమావేశంలోని ప్రత్యేక వైశిష్ట్యమేమిటంటే, రాజకీయంగా రెండు రెండు విడివిడి విభాగాలుగా వున్నట్టి ఒరిస్సా సంస్థానాలూ, ఒరిస్సారాష్ట్రీ ఉభయ ప్రతినిధులున్ను ఈ సమావేశంలో ఏకత్రపాల్గొన్నారు. అయం విశేషః.

గవర్నరు ప్రసంగం

ప్రారంభోత్సవం జరుపుతూ గవర్నరు లూయీగారు ఇటు ప్రసంగించారు:

"నిజంగా ఇది కలకాలమూ స్మర్తవ్యమైన సందర్భము. సాంతానికి ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయం స్థాపించుకోవలెనని ఉత్కళ ప్రజల వాంఛ అన్నటిదీ నేటిదీ కాదు. ఎన్ని సంవత్సరాలబట్టో వారి మనస్సుల్లో ఇది రేగుతూవస్తున్నది విశ్వవిద్యాలయం మనకు ప్రాప్తించావడానికి ఇన్నియేండ్లు పట్టింది.

ఇకమీదట మనం ఒంటరిగా నే నోడ్డుబట్టి ప్రయాణం సాగించవలసి వున్నది. ఇన్నాళ్లూ మనకు తోడునీడగానూ, ఆసరాగానూ వున్నట్టి రెండు విశ్వవిద్యాలయాల దృఢభుజస్కంధాలపై ఆధారపడి వుండవలసిన ప్రమేయం మనకు ఇకమీదట లేదు కాని, రాష్ట్రీయ విద్యాభివృద్ధి సమస్యలను తీర్చే విషయంలో పాట్నా, ఆంధ్ర విశ్వవిద్యాలయాలు చేస్తూవచ్చిన మహోపకారం పట్ల తనకుగల బాధ్యతమైన కృతజ్ఞతా ఋణాన్ని ఒరిస్సా ఏనాటికీ మరవజాలదు.

సంకుచితదృష్టి పనికిరాదు

ఈ విశ్వవిద్యాలయ నిర్వహణ విషయంలో మనమ దరము కొన్ని సంగతులు తప్పకుండా జ్ఞప్తి వుంచుకోవలసివున్నది ఈ విశ్వవిద్యాలయం ముఖ్యంగా ఉత్కళ సంస్కృతినే ప్రధానంగా పెట్టుకోవలసివున్నది. దాన్ని కాదనడానికి లేదు. కాని, దృష్టాన్లో సంకుచితత్వమూ, నన్ను మట్టుకో నే ప్రత్యేకత్వమూ కనబడుతూపోతే మాత్రము విశ్వవిద్యాలయం సఫలమెయోక తప్పదు మీరు గట్టిగా జ్ఞాపకం పెట్టుకోవాలి. మన విశ్వవిద్యాలయం ఈవర్గమూ ఆవర్గమూ అని ప్రజల్లోని ఏదో ఒకేఒక వర్గాతీపూ అవసరాలకోసమే పాటుపడటం కాదు అన్నివర్గాల అవసరాల కోసమూ విధిగా పాటుపడి తీరాలి. వశపారంపర్యంగాగాని, మాటాపలుకులవలగాని ఒరియా కాకుండా మన జనాభాలో ప్రాముఖ్యంగా వుంటున్న వ్యక్తుల అవసరాలు తీర్చడానికి పాటుపడడం అన్నట్లో కెల్లా మనకు అతిముఖ్యమైయున్నది. ఈకొత్తవిశ్వవిద్యాలయానికి మనము ఎంతకంత విశేషించి స్వాధీనపు స్వయంపర్యభావాలను కల్పిస్తామో అంతకంత విశేషించి ఈ విశ్వవిద్యాలయం తన కర్తవ్య సాధనలో మాటికీ ముమ్మాటికీ నిశ్చితమైన నుండదు గుణ వేయగలగుతుంది. విశాలదృష్టిలోనూ, శాంతిసహజాల్లోనూ, ఉదారచిత్తవృత్తిలోనూ, ధారాళతలాల్లోనూ మన విశ్వవిద్యాలయం పెద్ద పేరుప్రతిష్ఠలు సంపాదించుకోవలెన. మా ఆశ వ్యవహారనిర్వహణంలోగాని, అభిలషించివచ్చి ఆశయించే యావన్మంది జ్ఞాన సముపార్జనకూ దారిచూపడంలోగాని కృత్రిమత్వమూ, నిషేధనిర్బంధాలూ అనేవి ఈ విశ్వవిద్యాలయ చరిత్రలో పొడసూపనే పొడసూపకూడదు

బోధనావిధానంలో మార్పు

ఇప్పటి బోధనా పద్ధతులనుగూడ మనం సాకల్యంగా తిరగదోడవలసి వున్నది. భవిష్యదవసరాలకు అనుగుణమైనట్టి సరికొత్త ఆధునిక పద్ధతులను ప్రత్యక్షోదయోగమైన పద్ధతులను ప్రవేశపెట్టాలి. కేవలమూ తాతలనాటి అస్థిపంజరాలపైనే ఆధారపడి వాటి ప్రకారమే భవిష్యన్నిర్మాణం చేయబోయేటట్లయితే మన వ్యయప్రయాసలంతా వృథా అయిపోతాయి. పాతవాటిలోంచి అమూల్యమైనదీ, ఉపయుక్తమైనదీ ఏదేదున్నదో అది తప్పకుండా తీసుకోవలసిందే. దాన్ని తీసుకొని, ఆధునిక అభిరుచుల ప్రకారం, వర్తమాన కాలానుగుణంగా సరికొత్త మార్గంలో పరికొత్త పద్ధతులను అనుసరిస్తూ మనం ముందుకు నడవాలి వాడగిల్లిపోయిన భావాలనే ఇంకా పట్టుకొని ప్రాకులాడుతామంటే మట్టుకు లాభంలేదు మన విశ్వవిద్యాలయంవంటి నవ్యాతివ్య విశ్వవిద్యాలయం ఇంకా ప్రాచీన పంథాలో నేపడి మూఢవిశ్వాసాలకే అంటిపెట్టుకొనేటట్లయితే అంతకంటె శోచనీయం వేరేవుండదు."

ఉపాధ్యక్షుని ప్రసంగం

అధ్యక్షులవారిని ప్రారంభోత్సవం జరిపించమని సాదరంగా కోరుతూ మొట్టమొదటి ఉపాధ్యక్షులైన పి. పరిజాగారు ఇట్లు చెప్పిరి. "ఈ విశ్వవిద్యాలయ నిర్వహణ విశేషాల్లో మిక్కిలి ఆనందించదగ విశేషమేమిటంటే? విద్యావిషయాల్లో ఒరిస్సా రాష్ట్రమూ, ఒరిస్సా సంస్థానాలూ కలగలుపుగా సహకరించడం ఒక పెద్ద విశేషం. ఈ సహకారంవల్ల అశేష జనానికి అవిచ్ఛిన్నతృప్తికలిగింది."

సభాంగణంలో చాన్సలరు దంపతులు అడుగుపెట్టగానే ప్రోఛాన్సలరు మయూరభంజ్ మహారాజాగారున్ను, వైసుఛాన్సలరు పరిజాగారున్ను, రిజిస్ట్రారు వి. వి. జానుగారున్ను ఆ దంపతులకు స్వాగతసత్కారాలు సాంగోపాంగంగా సమర్పించిరి. లూయీసతీమణి గౌరవప్రేక్షకస్థానంలో ఆసీన అయి సభాకార్యక్రమాన్ని సాకల్యంగా తిలకించింది.

ప్రారంభోత్సవం ముగియంగానే ప్రోఛాన్సలరు, వైసుఛాన్సలర్లు ఛాన్సలరుగారికి వచ్చిన పెద్దలందరి పరిచయమూ చేశారు.

గాంధిగారికి సదుద్దేశముండెనా?

మస్లింలీగుకార్యదర్శిప్రకటన

అలిఘరు, అక్టోబరు 28: అలిఘరు నగరంలో మస్లిం లీగు కార్యదర్శి నవాబ్ జజాలియాఖాలీఖాను గారు ఉపన్యసిస్తూ యిలా చెప్పారు.

మహమ్మదీయులలో పరస్పర విభేదాలు కల్పించరాదని గాంధీజీ సంకల్పించి యున్నాడుగాని పాకిస్తాను సిద్ధాంతం అంగీకరించవలెననే సంకల్పం ఆయనకు లేదు.

జిన్నా-గాంధీలకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరముల రికార్డును బయటపెట్టినది జిన్నా కాదు దానిని వెల్లడిచేయడం తప్పు జిన్నాది కాదు. గాంధి-జిన్నా సంభాషణ జరుగుచుండగా సర్ ఫిరోజుఖాను నూనుగారు జిన్నావద్దకు చాటుగావచ్చి మాట్లాడివెళ్లెనను మాట అసత్యం.

రాజాజీ నిరూపించిన మరుతు పద్ధతులు జిన్నాగారిని వలలో చిక్కించుకొనుట కుద్దేశింపబడినవే గాని మరొకటికాదు కేంద్రప్రభుత్వాధికారం ఏమిన్నీ వీరి చేతులలో లేనట్టి యీసమయంలోనే వీరు పాకిస్తాను యివ్వడానికి అంగీకరించవచ్చాడు, నిజంగా కేంద్రప్రభుత్వాధికారం వీరిచేతులలోనికే వస్తే పాకిస్తాను ఇవ్వడానికి ఒప్పుకుంటారా?

మహమ్మదీయులు ప్రత్యేకంగా ఒక జాతివారనేది నిస్సంశయమైన నిర్వివాదమైన విషయం. యావద్భారతదేశానికి ఒక్కటే కేంద్రప్రభుత్వం ఉన్నంతకాలమూ యీ దేశానికి స్వాతంత్ర్యంరాదు. ఎందువల్ల నంటే, హిందువులకు మహమ్మదీయులకు కలిసి ఒక్కటే కేంద్రప్రభుత్వవర్గం ఉంటే అట్టి కేంద్రప్రభుత్వవర్గంలో హిందువులకే ఎక్కువ ప్రాబల్యం ఉంటుంది. మహమ్మదీయుల మాట చలామణికాదు.

దేశస్వాతంత్ర్యం అనేది ఒకరు దానముగా యిచ్చేదికాదు. పాకిస్తాను లభించడానికి దానిని ఇంకొకరు అంగీకరించవలసిన పనిలేదు. మా శక్తిసామర్థ్యాస్వాతంత్ర్యాల వల్లనే దానిని మేము సాధించి సంపాదిస్తాము

జాడలేని సైనికుల కుటుంబాలకు పింఛను

జాడ తెలియని సైనికుల యొక్క కుటుంబాలకు యిచ్చే ఆలవెన్సునుగురించి ఇండియను ఆర్మీఆర్డరు ప్రకటించబడింది. ఈ అలవెన్సు సదరు సైనికుడు కొన్ని నెలల నుండి ఇంటికి మనీయార్డరులు పంపకపోయినను యివ్వబడును.

కుటుంబానికి 7 నెలలవరకు మామూలు మొత్తము ఒసంగబడును. తరువాత పింఛను నిర్ణయించువరకు స్పెషలు అలవెన్సు ఒసంగబడును.

సైనికునిజాడ తెలియదని సైనికదళం నుండి ఇండియాకు మొదటివార్తవచ్చిన నెలాఖరునుండి అతను చనిపోయినట్లే ఎంచబడును. తరువాత రెండు నెలలవరకు జీతం యివ్వబడును.

మదరాసు రేడియో

నవంబరు 3 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 అలమేలు పట్టాభిరామన్. మ॥1-0 రేడియో మహిళామండలి (తెలుగు) 2-10; సా॥ 7-15 లాల్‌గుడి హాలాస్వాం అయ్యర్, సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5 30; రా॥ 8-15 యస్. వైద్య (వీణ) 8-0 సమానడుర్జీలు హర్ష-శ్రీనాథ (శ్రీ సింగరి లక్ష్మీకాంతంగారిచే తెలుగు ప్రసంగం) 9-0 యుద్ధానంతర విద్యావిధానం - కేంద్రవిద్యాలయ సలహాబోర్డు సభ్యుల చర్చ.

మదరాసు 2. (60-98 మీటర్లు) ఉ॥7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 రసరంగిణి. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

నవంబరు 4 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 టి. బలరామయ్య (క్లారియనెట్) మ॥ 1-40; 3-0 రికార్డులు. 2-10 ఏ. వెంకట్రామన్. సా॥ 5-30 సి. యస్. సీతారామన్. 7-15 సుందరితంపి. 8-0 కివలూరు యస్. మీనాక్షిసుందరంపిళ్లై.

మదరాసు 2. (60,98 మీటర్లు.) ఉ॥ 7-40 మ॥ 2-5 తెలుగులోవార్తలు. సా॥6-5 నాటికా గీరములు. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 2:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిటో ఆఫీసువెల 63-8-0 64-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1 కి రెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 154-0-0 పెంకాయ నూనె 38 పౌను గల డబ్బా 1 కి స్టాకులేదు కొప్పరి కాయలు (నిలువురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పరో ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వరకం 170-0-0

నల్కార: కాన్పూరు 51-0-9 52-0-9 బంగాళ, వెంది: నవరసు 1 కి (చిల్లరధర) 45-0-0 పెట్లాలంగాలు తులం 64-8-0. నీమవెంది తులం 100 కి (రెడి) 119-0-0 తులం వెంది 1 కి 1-3-9.

సేల్స్‌టాక్సు. ప్రత్యేకం

న్యూయార్కు వస్తుమార్కెటు

న్యూయార్కు, నవంబరు 1

న్యూయార్కు పత్తి: డిశెంబరు 21.59 21.60 జనవరి 21.52 / 21.52 మార్చి 21.66 / 21.67 మే 21.67 / 21.69 జులై 21.46 / 21.46 అక్టోబరు 20.72 / 20.73 డిసెంబరు 20.50 / 20.55 జనవరి 20.45 / 20.45 మార్చి 20.40 / 20.45.

మిడ్లింగ్ హాజరు	22.08
డిశెంబరు (గరిష్టధర)	21.64
(కనిష్టధర)	21.58

స్త్రీల కాలేజికి 10 లక్షల దానం

మదరాసు, నవంబరు 2: గూడూరులో స్త్రీలకు ప్రత్యేకంగా ఒక కాలేజి కట్టించుటకు మదరాసులోని ఒక బోర్డువారు ప్రముఖులు రూ 10 లక్షలు ఒసంగెను. ఈ కాలేజి 1945 జూనునుండి ప్రారంభించుటకు తగిన అనుమతి పదు పాయాలిమ్మని విశ్వవిద్యాలయంవారికి వ్రాసిరి.

ధాన్యం కొనే నియమం

గ్రెయిను పర్చేజింగు ఆఫీసరుయొక్క గ్రాతమూలకమగు అనుమతి లేనిది ఎవ్వరును ఎవరిగద్దరు నోటిఫై చేయబడిన ధాన్యములు కొనరాదు. కొనుటకు కంట్రాక్టు చేసుకోరాదు అని యీ వారం గజిటులో ప్రొక్యూరుమెంటు అడ్డరుకి సవరణ ప్రకటించబడెను.

4-వ వారము

2-11-44 గురువారమునుండి

సాగర్‌లో

శుక్ర, శని, ఆదివారాలు రోజూ 3 ఆటలు. యితర రోజులలో 2 ఆటలు. సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు

మోతీలాల్, చంద్రమోహన్, చార్లీ, నర్గీస్ నటించిన

మెహబూబ్ ప్రొడక్షన్సువారి సంగీత సాంఘిక చిత్రం

తఖ్‌దీర్

ఒకతల్లి, చెడిన కూతురి కథ హృదయంగమముగా ప్రదర్శింపబడినది.

మీ కుటుంబం యావత్తు చూచి ఆనందింపవలసిన చిత్రము.

3-వ వారము

3-11-44 శుక్రవారమునుండి

సెలెక్టులో

శని, ఆదివారాలు 3 ఆటలు. ఇతర రోజుల్లో 2 ఆటలు సా॥ 6-15, రా॥ 9-30 గం॥లకు

మజ్‌హర్ ఖాన్, స్వర్ణలత, ఉల్లాస్, యాకూబ్ నటించిన

మజ్‌హర్ ఆర్టు ప్రొడక్షన్సువారి

బారి - బాత్

తరతరాలుగ విజ్ఞానము, నాగరకత జ్యోతులను అఖండముగ వెలిగింపజేయదగిన సందేశము.

తప్పక చూడవలసిన చిత్రము.